
కీర్తనలు

# భక్తి - ముక్తి - జానపద గేయాలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org    Mobile App: Free Gurukul    email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul    Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

జానపద గేయాలు

# "భక్తి - ముక్తి"

వింజమూరి సీతాదేవి, ఎమ్.లిట్.,
(రిటైర్ జానపద సంగీత నిర్వాహకురాలు,
ఆకాశవాణి, హైదరాబాద్)



# కృతజ్ఞతలు

ఈ గ్రంధ ప్రచురణకు ఆర్థికంగా సహకరించిన కళా సాహిత్యాభిమానులు, స్వధర్మ స్వారాజ్య సంఘాధి నేతలు, శ్రీ బి.వి.ఎస్.ఎస్. మణిగారికి నా కృతజ్ఞతాభివందనాలు.

వింజమూరి సీతాదేవి

స్వధర్మ స్వారాజ్య సంఘ స్థాపకులు శ్రీ కౌతా సూర్యనారాయణరావు గారు.

కౌతా సూర్యనారాయణగారిది సంపన్న కుటుంబం. ఆయన తన జీవితాన్ని ఒక స్కూలు టీచరుగా ప్రారంభించారు. జీతం నెలకు 7 రూపాయలు, చిత్త శుద్ధితోనూ, క్రమ శిక్షణతోనూ జీవితానికి మెరుగులు దిద్దుకుంటూ ఆయన క్రమంగా ఎదిగారు. చివరికి దక్షిణ దేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలలో ఒకరుగా రూపొందారు. ఆయన అనేక పారిశ్రామిక సంస్థలను స్థాపించారు. వాటిలో ముఖ్యమైనవి - ఇండియన్ కామర్స్ అండ్ ఇన్‌డస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్, మదరాస్, కౌతా స్టీల్ ప్రోడక్ట్స్, బీహైవ్ ఫౌండ్రీ మొదలైనవి. కౌతా స్టీల్ ప్రోడక్ట్స్, విదేశాలనుంచి దిగుమతి చేసుకునే సామగ్రికి ప్రత్యామ్నాయమైన వాటిని నిపుణతతో తయారు చేసి ఖ్యాతి గడించింది.

సూర్యనారాయణరావుగారు 1930 సంవత్సరంలో స్వధర్మ స్వారాజ్య సంఘాన్ని స్థాపించారు. విద్యా విషయకమైన, మతపరమైన ధార్మిక కార్యాలలో తను సాధించ తలచిన ఆశయాలకు ఆ సంస్థ ద్వారా రూపకల్పన చేశారు. తన ఇష్టదైవం అయిన శ్రీ కృష్ణ పరమాత్మకు తను ఎంతో ఋణపడి వున్నట్లు ఆయన భావించారు. తన ఐహిక, ఆధ్యాత్మిక ప్రగతికి ఆ భగవానుడే సంపూర్ణంగా అనుగ్రహించాడని సూర్యనారాయణరావుగారు నమ్మారు. ప్రచారం ఏమీ కోరని దాన శీలుడాయన, సమయ స్ఫూర్తికీ, మొక్కవోని క్రమశిక్షణకూ

సూర్యనారాయణరావుగారు పేరు పొందారు. ఆయన సహచరులు సూర్యనారాయణరావుగారిని "పారిశ్రామిక వేదాంతి" అనేవారు. స్వధర్మ స్వారాజ్య సంఘం, స్కూళ్లను స్థాపించింది. స్కాలర్‌షిప్పులను ఏర్పాటు చేసింది. సాంఘిక సంస్థలను నెలకొల్పింది. పత్రికలను నడిపింది. ప్రింటింగ్ ప్రెస్సులను స్థాపించింది. సూర్యనారాయణ రావుగారి దాతృత్వం భారతీయ సంస్కృతీ వికాసానికి బహువిధాల ఎంతగానో ఉపకరించింది.

సూర్యనారాయణరావుగారు అనేక విద్వత్ సదస్సులను నిర్వ హించారు. అగాధములైన ఖండన - ఖండ - ఖాద్యాది అద్వైత గ్రంథాలను గూర్చి అమూల్యమైన చర్చలు, సాంప్రదాయిక పద్ధతులలో జరిపించారు. మహామహోపాధ్యాయ శ్రీ అనంతకృష్ణశాస్త్రి, మైసూరు సంస్థాన పండితులు శ్రీ వేంకటేశ్వరశాస్త్రి, శ్రీ ద్రావిడ రాజేశ్వరశాస్త్రి మున్నగు పెద్దలు, సూర్యనారాయణరావుగారు భారతీయ సాంస్కృతిక వికాసానికి, మనకు అంతిమధ్యేయమైన నిత్య నిరతిశయానంద సాధనకూ చేసిన కృషిని ఎంతగానో మెచ్చుకున్నారు, అభినందించారు.

సూర్యనారాయణరావుగారు తలపెట్టిన మహత్తర కార్యాన్ని, వారి దౌహిత్రులు శ్రీ బి.వి.ఎస్.ఎస్. మణిగారు ఎంతో దీక్షతోనూ, దక్షతతోనూ, విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

# ప్రశంసాశీస్సులు

బెజవాడ గోపాలరెడ్డి
(ఉత్తర ప్రదేశ్ గవర్నర్
1967-1972)

"శాంతినికేతన్"
నెల్లూరు - 3
16-7-1985

వింజమూరి సీతాదేవి, ఉద్యోగ జీవితమంతా జానపద సంగీత గేయాలను సేకరించడంలోనే గడిచింది. జానపద సాహిత్యము, సంగీతము, మన అమూల్య సంపద. శతాబ్దములుగా నోటి నుండి నోటికి ధ్వనించుచూ, ప్రతిధ్వనించుచూ వచ్చిన, సౌభాగ్యము. చదువురాని పల్లె సీమలలో బ్రతికి యుండిన సాహిత్యము, సంగీతము, అపారమైనవి, భూమికి అంటుకుని యుండినవి. నాగరికుల కవి అందరాని ముత్యాలు గానే వుండినవి. ఈ శతాబ్దములో జానపద సాహిత్యమును గురించి కొన్ని విశ్వవిద్యాలయాల్లో పని జరుగుతూనే వున్నది. సంగీత విషయమై అంత విరివిగా కృషి జరగలేదు. ప్రప్రథమంగా పాడి, ప్రచారము చేయటంలో కృషి చేసిన వారు సీతా అనసూయగారలు. జంట అష్టావధాన కవులవలె, ఈ వింజమూరి సోదరీమణులు, జిల్లాలలో ప్రచారం చేశారు - చాలా ఏండ్లుగా జానపదుల దేశీయ స్వర విధానాన్ని గమనించి, అదే విధంగా పాడి, రేడియో, రికార్డుల ద్వారా వ్యాప్తంలోకి తెచ్చిన ఘనత ఈ సోదరీమణులకే దక్కుతుంది.

సేకరణ విషయంలో, అపారమైన కృషి చేసే అవకాశం దాదాపు 25 సంవత్సరాలుగా, ఆకాశవాణి జానపద సంగీత నిర్వాహకురాలిగా, సీతాదేవికి లభించింది. ఎక్కడో మారుమూల గ్రామాలకు పోయి, పాటలనువిని, వాటి మాటలను వ్రాసుకుని, వాటి స్వర విధానమును గమనించి కొన్ని వందలూ వేలూ పాటలు సభ్యతా ప్రపంచమునకు అందక మారుమూల దాగి యుండిన మాణిక్యములను సేకరించి అందచేశారు సీతాదేవి. దాదాపు ఆంధ్ర

ప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో తిరిగారు. పల్లెసీమల జనుల ఆదర సహకారాలను పొందారు.

సీతా అనసూయ గార్లను నేను మొదట కాకినాడలో, 1936లో, డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు పరిచయము చేసి నప్పుడు చూడడం, వారి సమక్షంలో వీరు పాడినప్పుడు వినడము జరిగినది. అంటే దాదాపు 50 ఏళ్ల పరిచయం, వీరితో, వీరి కంఠ మాధుర్యంతో. వీరు నాస్నేహితులు, పూజ్యులు, కీర్తికాయులూ అయిన శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రిగారి మేనకోడళ్లు అవుటచేత మరింత సన్నిహితులైనారు. వారి పాటలను, తమ సంగీతము ద్వారా, రేడియో ప్రసారముల ద్వారా ప్రచారములోకి తెచ్చారు. అనేక నగరాలలో పాడి, ప్రజల రంజింప చేశారు. రాష్ట్రపతి భవనంలో డా॥ రాజేంద్రప్రసాద్, డా॥ రాధాకృష్ణన్ సమక్షంలో పాడి, వారికి సంతోషమునూ ఆశ్చర్యమునూ కలిగేటట్టు చేశారు. జీవితాన్నే దీనికి కైంకర్యము చేసినారా అనిపిస్తుంది.

ఇప్పుడు సీతాదేవి ఈ గేయాలను కొన్ని సంపుటాలుగా, శీర్షికల క్రింద విభజించి ప్రచురించ పూనుకొనడం చాలా ప్రశంస నీయమైన పని. ఈ కృషికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగురీతి సహాయము చేయగలవని ఆశించుచున్నాను. ఈ ధార, కాలపు ఎడారులలో ఇంకిపోకుండా చూడవలసిన బాధ్యత అందరి మీదనూ కలదు. ప్రచురణ కాబోయే ఈ సంపుటాలు ఆంధ్రుల మన్నన పొందకలవని ఆశిస్తున్నాను.

బెజవాడ గోపాలరెడ్డి

# అభినందన

డాక్టర్. సి. నారాయణరెడ్డి
ఎమ్.ఏ. పి.హెచ్‌డి., డి.లిట్.
వైస్ ఛాన్సలర్
తెలుగు విశ్వవిద్యాలయం

కళా భవనం
సైఫాబాద్
హైదరాబాద్ - 500 004
ఆంధ్రప్రదేశ్.

జానపదగేయ సరస్వతికి తమ గళాన్నీ, కాలాన్నీ కర్పూరంలా వెచ్చించిన ప్రతిభామతి వింజమూరి సీతాదేవిగారు. ఆవిడ సహన సౌజన్యాల సమన్వయంతో సేకరించిన జానపద గీతాలు కోకొల్లలు. ఇప్పటికే వాటిలో కొన్నింటిని పుస్తక రూపంలో ప్రచురించారు. 'భక్తి - ముక్తి' జానపద గేయాలు అనే పేరుతో వెలువరిస్తున్న ఈ సంపుటి సరికొత్తది. రకరకాల వృత్తులూ, ప్రవృత్తులూ పలికిన రసవత్తర గేయ కృతులు ఈ సంపుటిలో పీట వేసుకున్నాయి. ఇంత చక్కని గ్రంథాన్ని అందిస్తున్న సీతాదేవిగారికి నా అభినందన.

సి. నారాయణరెడ్డి

# పరిచయం

పాలగుమ్మి విశ్వనాథం
రిటైర్డ్ లలిత సంగీత నిర్వాహకుడు
ఆకాశవాణి

1-2-288/14 దోమల్‌గూడ
హైదరాబాద్ - 29
18-9-1988

సుమారు పది పదిహేను సంవత్సరాల క్రితం వరకు ఆంధ్ర దేశంలో ఇంటింటా ఎంతో చనువుగా, అప్యాయంగా తలుచుకునే పేర్లు అనసూయ - సీత. ఈనాటికి కూడా కొందరు అడుగుతుంటారు "వీళ్ళల్లో సీత ఎవరు అనసూయ ఎవరు" అని విడదీయలేనంతగా కలిసిపోయి పెరిగిన సంగీతపు జంటయిది. ఏవో సుందర ఉద్యాన వనాల్లో విహరిస్తూ కొత్త సువాసనలు వెంటతెచ్చుకున్న సీతాకోక చిలుకల్లాగ కన్పించేవారు వీళ్లు. ఆ రోజుల్లో వీళ్ల పాట విని, మతులు పోగొట్టుకున్నవారు వున్నారు, కవిత్వాలు వ్రాసిన వారున్నారు.

శాస్త్రీయ సంగీతానికి భిన్నమైన ఒక సంగీతానికి రూప కల్పన జేసి, అది ప్రజలు వినేట్టు చేసి దానికి సభా గౌరవం కలిగించిన ఘనత వీరికే దక్కుతుంది. ఆరోజుల్లో వింజమూరి సోదరీమణుల పాటలేని సభలుగాని, సమావేశాలుగాని బహు అరుదు.

స్వాతంత్ర్య భావాలతో జాతి మేల్కొన్న సమయంలో, ప్రముఖ భావకవుల కలాల్లోంచి ఉరకలు వేస్తూ కొత్త పోకళ్లతో వచ్చిన ప్రతి గీతం అనసూయ సీతల గళాల్లో మార్మోగి సార్థకం అయింది. అందుకే మేనమామ కృష్ణశాస్త్రిగారి పాటలు వీళ్ల నిక్షేపాలు.

అనసూయ సీతలకి కొన్ని అదృష్టాలు కలిసి వచ్చాయి. ఒక ప్రక్క పండితుడు, నాటకకర్త, సహృదయుడు అయిన తండ్రి నరసింహారావుగారు, మరోప్రక్క మేరువులా మేనమామ కృష్ణశాస్త్రి, కాకినాడలో సాయంకాలాలు వీళ్ల యిల్లు దర్బారులా వుండేది. కృష్ణ శాస్త్రిగారు సభాపతి. వివిధ రంగాల్లో ప్రముఖులు కొలువు తీర్చేవారు. సంగీత విద్వాంసులు మునుగంటి వెంకట్రావుగారు,

జానపద సంగీత పితామహుడు వల్లూరి జగన్నాధరావుగారు, శివ శంకర శాస్త్రిగారు, అడివి బాపిరాజుగారు - ఇలా ఒకరేమిటి, కవులు కళాకారులతో కలకల్లాడు తుండేది. భవిష్యత్‌ని ఎంతో ఆశతో, నమ్మకంతో ఊహించుకునే రోజులవి. కొత్త ఉత్సాహం తొణికిస లాడే రోజులవి. కొత్తకవితలు మొదట అక్కడే వినిపిస్తుండేవి. మధ్య మధ్య అనసూయ సీత పాటలతో నిత్య కల్యాణం పచ్చ తోరణంలా వుండేది. మునుగంటి వెంకటరావుగారి వలన శాస్త్రీయ సంగీతంలోనూ, వల్లూరి జగన్నాధరావుగారి వలన జానపద సంగీతం లోనూ వీళ్లిద్దరి అభిరుచి ఏర్పడింది.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో సీతాదేవి జానపద సంగీత శాఖను చేపట్టినప్పటి నుంచీ, ఆమె జీవితంలో కొత్తమలుపు వచ్చింది. జానపద సంగీతానికి మంచి రోజులు వచ్చాయి. ఎక్కడో మారు మూలల్లో మరుగున పడిపోయిన జానపద సంగీతం వెలుగులోకి రావడం మొదలైంది. అమాయకులు పాడుకునే అనాగరికమైన పాటలుగా జమకట్టబడి, పల్లె పట్టులకే పరిమితమై పోయిన ఈ జానపద సంగీత సంపద వైపు పట్నవాసుల దృష్టి మరల్చింది సీతాదేవి, ఆకాశవాణి ద్వారా. ఎంతో మంది జానపద గేయాలు సేకరించారు. ఎన్నో సంకలనాలు వచ్చాయి. జానపద గేయాలకు ప్రాణం, వాటికి నీడగా అంటి పెట్టుకున్న సంగీతం. సహజమైన సంగీత కవచంతో ఆవిర్భవించిన పాటలు జానపద గేయాలు. అల్లాంటి సజీవమైన జానపదగేయాలని ఆంధ్ర ప్రజానీకానికి అందించిన ప్రత్యేకత సీతాదేవిది.

ఒక టేప్‌రికార్డ్‌ని, ఒక ఇంజనీరుని వెంటబెట్టుకుని, ఆంధ్రదేశంలో మారుమూల ప్రాంతాలకు వెళ్లి, ఎన్నో గేయాలు యధాతధంగా సేకరించింది సీతాదేవి. ఇందులో ఎన్నో ఇబ్బందులు ఎదురైయేవి, జానపదులు కొత్తవాళ్ల దగ్గర పాడమంటే బిగుసుకు పోతారు. వాళ్ల పరిసరాల్లో హాయిగా పాడుకుంటారు. అల్లా వాళ్లు పాడుకుంటూంటే

వింటేనే వాటి రుచి తెలుస్తుంది. వాళ్ల సహజ ధోరణిలో పాడేలా చేయడానికి ఎంతో ఓర్పు, నేర్పు కావాలి. వాళ్లతో చనువు పెంచు కోవాలి. వాళ్ల జీవన విధానం మీద సానుభూతి వుండాలి. వాళ్ల మాట్లాడే భాషలో వారికి చేరువ కావాలి, ఒక్కొక్కప్పుడు వాళ్ల పాడే పాటలో మాటలు తెలియవు. జానపదుల పలుకుబళ్లు తెలి సుండాలి ; మాండలీకాలతో పరిచయం వుండాలి. సంగీత జ్ఞానం వుండాలి. ఈ లక్షణాలన్నీ సీతాదేవికి దండిగా వున్నాయి.

అన్నిటికంటే పెద్ద ఇబ్బంది ఇంకొకటి వుంది. ఒక రకమైన శీతోష్ణ పరిస్థితులలో ఏపుగా పెరిగిన మొక్క, ఇంకో వాతావరణంలో నాటితే, వడగొట్టి వాడిపోవచ్చు. అలాగే ప్రశాంత వాతావరణంలో పల్లె పట్టులలో సహజ మాధుర్యంతో వినబడే జానపదగేయం, నాగరిక వాతావరణంలో శిక్షణ పొందిన గాత్రాల్లో పడితే, వాటి అసలు అందం అడుగున పడిపోయి, పల్లెపడుచుకు పట్టుచీరగట్టి ఏడు వారాలనగలు తొడిగినట్టు వుండే ప్రమాదం వుంది. ఈ ప్రమాదంలో పడకుండా, అవి పాడడానికి అనువైన గాత్రాలను ఎంచుకొని, ఆ పాటల సహజ మైన అందచందాలు వెదజల్లుతూ ఆకాశవాణి ద్వారా ఎన్నో పాటలు సమర్పించింది సీతాదేవి. అవన్నీ ఆధునిక శ్రోతలకు కూడా దగ్గరగా వచ్చి, ఎంతో ప్రచారం పొందాయి. ఇల్లా ఎంతో శ్రమ పడి, సేకరించి ప్రచారంలోకి తెచ్చిన జానపదగేయ సంపద, సీతాదేవి పుస్తక రూపంలో మనకి అందిస్తున్నది.

తన 25 సంవత్సరాల కృషి ఫలితాన్ని ఆంధ్ర ప్రజానీకం హర్షించి ఆదరిస్తారని నా నమ్మకం.

ఈ సంకలనంతో పాటు, ఆ పాటల కాసెట్ కూడా జత పరచడం బంగారానికి తావి అబ్బినట్టు వుంది.

పాలగుమ్మి విశ్వనాథం

# వింజమూరి సీతాదేవి
# కోకిల స్వరం

డా. ఎం. ఆర్. అప్పారావు M.A.D.Litt
మాజీ వైస్ ఛాన్సలర్,
ఆంధ్ర యూనివర్సిటీ

ఉయ్యూరు గార్డెన్స్
నూజివీడు ఎ. పి. 521 201
ఫోన్ : 40

వింజమూరి సోదరీమణులు అనసూయాదేవి, సీతాదేవి, తెలుగు నాటికి చిరపరిచితులే. వీరి తండ్రిగారు 'పద్మశ్రీ' వింజమూరి నరసింహారావుగారు, తల్లిగారు, వెంకటరత్నమ్మగారు, కవులు, పండితులు, సంఘ సంస్కర్తలు. వీరి కుటుంబంతో మా కుటుంబానికి, పిఠాపురం మహారాజా రావు సూర్యారావు బహదూర్ వారి కుటుంబానికి, గురుదేవులైన బ్రహ్మర్షి వెంకటరత్నం నాయుడు గారికి, అత్యంత సాన్నిహిత్యం కలదు. మహాకవి 'పద్మభూషణ్' డాక్టర్ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు, అనసూయ సీతలకు మేనమామే.

ఇంత కుటుంబ ప్రఖ్యాతి, స్వయం ప్రతిపత్తిగల వింజమూరి సీతాదేవి, ప్రప్రథమురాలిగా జానపద సంగీతంలో పరిశోధన చేసి మద్రాసు యూనివర్సిటీ వారి ఎం.లిట్. డిగ్రీని పొంది, ఆకాశవాణిలో జానపద సంగీత నిర్వాహకురాలిగా పనిచేసి, వేలాది అమూల్యమైన జానపద గేయాల్ని, వాటి సంగీతంతో సహా సేకరించి, ఆకాశవాణి ద్వారా పాడి, పాడించి, ప్రచారంచేసి, పుస్తక సంపుటులుగా ప్రచురించింది. ఈ పాటల్ని, ప్రముఖ కళాకారులచేత పాడించి, కేసెట్స్‌గా రూపొందించింది.

ఈ 'భక్తి - ముక్తి' జానపదగేయాలు, సంగీత సాహిత్యాలకు సమాన ప్రాధాన్యం కల తత్త్వాలు, భజనలు, భక్తిపాటల సంపుటి. దీనితోపాటు, ఇందులోని కొన్ని పాటలను, ప్రపంచ ఖ్యాతి వహించిన 'పద్మవిభూషణ్' డాక్టర్ మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారిచే పాడించి, కేసెట్‌గా రిలీజ్ చేశారుకూడా.

సీతాదేవి, ఆకాశవాణిలో 25 ఏళ్లు పనిచేసి, పదవీ విరమణ చేసినా, తన ప్రచురణల ద్వారా సంగీత సారస్వత కృషి సాగిస్తూనే వుంది. భగవంతుడు ఆమెకు ఆయురారోగ్య ఐశ్వర్యాలిచ్చి ప్రోచుగాత!

యం. ఆర్. అప్పారావు

'Padma Vibhushan'
'Sangeetha Kalanidhi'
**Dr. M. Balamurali Krishna**

No. 3, Kanakashri Nagar
Cathedral Road
Madras - 600 086.
Phone : 478192

# ప్రశస్తి

వింజమూరి సీతాదేవి అంటే తెలియనివారు అరుదు. జానపద సంగీత పునరుద్ధరణగాను జన్మమెత్తి సఫలీకృతురాలైనారు ఈమె. కనుమరుగునకు జొచ్చి ఆదరణకు నోచుకొని జానపద సంపత్తిని, దాని ప్రభావాన్ని, ముఖ్యత్వాన్ని తిరిగి వెలుగులోకి తీసుకొచ్చి, ఘనత చెందిన వారిలో ముఖ్యులు సీతాదేవి. జానపద సంగీతంలోని శాస్త్రీయతను పరిశోధించి ఎం. లిట్ పట్టమలంకరించిన ప్రథమురాలు.

నేను ఆకాశవాణిలో సంగీతశాఖ నిర్వాహకునిగా మద్రాసు కేంద్రంలో పనిచేసిన రోజుల్లో సీత జానపద సంగీత నిర్వాహకురాలిగా ఆకాశవాణిలో చేరి ప్రతి పల్లెకూ పయనించి సేకరించి, ప్రసారించి శ్రవణానందాన్ని కలిగించి జానపద సంగీతం యొక్క ముఖ్యత్వాన్ని ఔన్నత్యాన్ని ప్రజలకు అందించి అందరినీ అలరింపచేసిన ఈమె సేవలు చిరస్థాయి. అంతేకాక తాను సేకరించిన గేయాలను చక్కని రూపురేఖలు దిద్ది కేసెట్లుగా వెలువడించారు. అందులో కొన్ని పాటలు పాడే అవకాశం కూడా నాకు కల్పించారు. జానపద సంగీతం, తమ తమ హృదయాలలోంచి పొచ్చుకుని అనుభవాలలోని అనుభవాలు హాయిగా స్వతంత్రంగా ఆలాపించబడినది. ఆ తర్వాత దీని ప్రాతిపదికంగా సంగీతానికి శాస్త్రీయత అనే స్థాయి కలిగింది. జానపద సంగీతం అంటే ఏదో పచ్చిది, అంటరానిది అని అనుకునే స్థాయి నుంచి, ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చిన ఘనురాలు సీతాదేవికి ఎన్నో గుర్తింపులు సన్మానాలు జరిగాయి. ఇంకా యెన్నో జరగనున్నాయి. ఈమె కృషిని మనసారా అభినందిస్తున్నాను. ఆయురారోగ్యాలతో ఈ కృషి నిరవధికంగా, నిరంతరంగా కొనసాగడానికి సంగీత సరస్వతి ఈమెను ఆశీర్వదించుగాక!

12-1-91

ఇట్లు
బాలమురళీ కృష్ణ

# సుమాంజలి

నేను రిటైర్ అయిన రోజున, ఇకముందు నేనేం చెయ్యాలి అనే ఆలోచన కలిగింది. నాకు జ్ఞానం వచ్చిన దగ్గర నుంచీ, మా అక్కయ్య, అనసూయాదేవి, నేనూ కలిసే పాడడం అలవాటై పోయింది. అందుకే, ప్రజల్లో మేమిద్దరం ఒకే వ్యక్తిగా నిలిచి పోయాం.

వ్యక్తిగతంగా నాకు పేరు సంపాదించి పెట్టింది ఆకాశవాణి. ఆ సంస్థకి కృతజ్ఞతలు చెప్పుకోడం నావిధి. వినయ పూర్వకంగా చెప్పుకోవాలంటే, జానపద సంగీత శాఖకు, ప్రప్రథమ నిర్వాహకు రాలిగా, జానపద సంగీతానికే ఆకాశవాణిలో, ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించ పెట్టకలిగా నన్న ఆత్మ సంతృప్తి పొందకలిగాను, శ్రోతల అభిమానాన్ని అందుకో కలిగాను.

ఇలా వుద్యోగ రీత్యా సేకరించిన పాటలు కోకొల్లలు. వీటిలో కొన్ని పుస్తక రూపంలో పొందుపరచాలనే సదుద్దేశం కలిగింది.

కర్నాటక సంగీతంతో బి.యే. అయాక, 'ఆంధ్రదేశపు జానపద సంగీతం'లో పరిశోధన చేసి, 1952లో ఎం.లిట్. డిగ్రీని పొందాను. ఆ పరిశోధనా ఫలితమే నా ఇంగ్లీషు గ్రంథం 'Folk Music of Andhra Pradesh.' అది కేవలం, శాస్త్రీయ దృష్టితో, సంగీత పరంగా వ్రాసింది. సంగీతజ్ఞులకే ఎక్కువగా అందుబాటులో వుండేది.

కాని, నేను తలపెట్టిన ఈ పాటల పుస్తకాలు ఆబాలగోపా లానికీ అందుబాటులో వుండాలని నా సంకల్పం. దాదాపు ఈ పాటలన్నీ ఆకాశవాణి ప్రసారాల ద్వారా వినిపించినవే కనుక, స్వరా లతో వేయదలచుకోలేదు. అలావేస్తే, ఆ పరిధి విద్వాంసులకే పరిమితమవుతుంది. ఎవరైతే నాకి పాటలు అందించారో, ఆ పల్లె ప్రజలు భద్రపరచుకోలేని పాటల్ని, వారికే తిరిగి పుస్తకాలుగా, కాసెట్సుగా అందించి తరించాలనిపించింది. ఇంతవరకూ వెలు

వడిన పుస్తకాలు 'లాలి - తాళి', 'గోపాల కృష్ణుడు', 'పండుగలు - పబ్బాలు', జానపద గేయాలు. వీటిలోని కొన్ని పాటలని కాసెట్స్‌గా వేయగలిగాను. ఇది, భక్తి - ముక్తి జానపద గేయాలు.

భక్తిని వ్యక్తం చేసేది జీవాత్మ, ముక్తిని ప్రసాదించేది పరమాత్మ. నిత్యమూ పరమాత్మలో ఐక్యం కావాలనే జీవాత్మ తపన.

ఈ భక్తిభావము అదృశ్య వాగ్గేయ కారులైన జానపదుల అకల్మష హృదయాల నుంచి, భావ గర్భితాలైన తత్త్వాలుగా, భక్తి గేయాలుగా ఉప్పొంగి, వచ్చినవి.

ఆబాల గోపాలాన్ని అయస్కాంతంలా ఆకర్షించి, ముగ్ధుల్ని చేస్తున్న, సంగీత కళానిధి, వాగ్గేయకారుడు, నా సోదరుడు పద్మవిభూషణ్ Dr. బాలమురళీకృష్ణ నా ఈ పాటలు, క్యాసెట్‌లో పాడినందుకు కృతజ్ఞతలు, ఆశీస్సులు.

డా. బెజవాడ గోపాలరెడ్డిగారి ఆశీఃపూర్వక ప్రశంసలు, డా. సి. నారాయణరెడ్డిగారి అభిమాన పూరిత అభినందన, పాలగుమ్మి విశ్వనాథం గారి సన్నిహిత పరిచయం, ఎం. అర్. అప్పారావుగారి వాత్సల్య వాక్యాలు, Dr. బాలమురళీకృష్ణ సునాద 'ప్రశస్తి' నాకెంతో ఉత్సాహాన్నీ ప్రోత్సాహాన్నీ కలిగించాయి. వీరికి నా హృదయ పూర్వక సుమాంజలులు.

ఈ పుస్తకాన్ని, ఆకర్షణీయమైన బొమ్మతో రూపొందించిన చిత్రకారుడు, మా మేనమామ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి కుమారుడు బుజ్జాయికి నా ఆశీస్సులు. ఇంత చక్కగా ముద్రించిన శ్రీ సేవా మందిర్ ప్రెస్ వారికి అభినందలు.

సీతాదేవి

# విషయ సూచిక


| పాటలు | | పుటలు |
|---|---|---|
| 1. | నీ మహిమ తెలియనైతి ! | 1 |
| 2. | భగవంతా ! నీదే భారమురా ! | 2 |
| 3. | ఈశ్వరున కెరుక ! | 3 |
| 4. | రాధా మనోహర ! | 4 |
| 5. | శ్రీ కృష్ణ దేవుడు | 5 |
| 6. | చెప్ప లేదంటనక పొయ్యేరు ! | 6 |
| 7. | శివశివ అని భజియించెడు వారికి | 7 |
| 8. | పుత్రుడు – శత్రుడు ! | 8-9 |
| 9. | పారస నేత్రుడరా ! | 10 |
| 10. | రాముని మాటలు | 11 |
| 11. | వరహావతారం | 12 |
| 12. | సీతాభి రామా ! | 13 |
| 13. | దీని భావము తెలియురా ! | 14 |
| 14. | తెల్సుకోండి జనులార ! | 15 |
| 15. | సాలె కుమ్మరి | 16 |
| 16 | కనీ వినీ ఎరుగని వింతలు ! | 17 |
| 17. | విన్నవారికి కలుగు పుణ్యములు | 18 |
| 18. | మాయ జీవమా ! | 19 |
| 19. | తెలుసుకోండి తెలుసుకోండి ! | 20 |
| 20. | దీని అర్థ మేమొ ! | 21-22 |
| 21. | పోతులూరో శివ పోతులూరు ! | 23-24 |
| 22. | యాగంటి లింగా ! | 25 |
| 23. | దేవుడొక్కడే ! | 26 |
| 24. | మళ్లీ జన్మంబు కల్ల ! | 27 |
| 25. | రామ నామం ! | 28 |
| 26. | మాయ బ్రహ్మము ! | 29 |

27. రామ ! నే మ్రొక్కెద బ్రోవ ! 30
28. చిత్తము చెడునుర ! 31-32
29. ఏమని చెప్పుదు లోకులకు ! 33
30. మనసా ! 34
31. ఏమంటరు ? 35
32. శివ గోవింద ! 36
33. భజ గోవింద ! 37
34. పాండు రంగా ! 38
35. ఝూటా - బాట ! 39
36. ఏమి సేతు రామయ్య ! 40-41
37. సంసారము నే నెటుల చేయుదును ! 42
38. చింత వలదు ! 43
39. తల్లిరో ! సీతమ్మా ! 44
40. వెంకట రమణా ! 45
41. చందమామ చందమామా ! 46
42. ఇక్కడ - అక్కడ ! 47
43. లోక మంతెవ రెంగిలి ? ఓ రమణా ! 48
44. శివ తాలె లింగ లింగాలు ! 49
45. దొరకదు మోక్షం ! 50
46. రాముల సంగీతమే 51
47. శివలోక మున్నది ! 52
48. ఆనందమే రామ చిలుకా ! 53
49. యతి రామానుజా ! 54
50. శివలింగ మున్నది ! 55
51. రామ చిలుకా ! 56
52. రామ రామ రామ ఉయ్యాలో ! 57-58
53. హరి హరి ఓరామ ఉయ్యాలో ! 59
54. ఓరన్నా ! 60-61

55. తోడెవ్వరే నీకు జీవా ! 62
56. గురుడా ! 63
57. ఇద్దరొక్క చోట ! 64
58. విష్ణు, ఈశ్వర, బ్రహ్మ ! 65-66
59. ఆశ యెందు కంటా ! 67-68
60. ఓరోరి జీవా ! 69
61. మాయది మాయది ! 70
62. దండాము రఘురామ ! 71
63. సామాన్య మటోయి ? 72
64. రామ చిలుకా ! 73-74
65. ఓ మనసా ! 75
66. నిద్ర మేలుకో ! 76
67. ఆనందో బ్రహ్మానందం ! 77
68. గోవిందా ! అనండి ! 78
69. జ్ఞాన మెరుగు ! 79
70. శివ కేశవులకు భేదమా ? 80
71. తానెవ్వరో ! 81
72. జీవితం గారడీ ! 82-83
73. శివశంకరా ! 84
74. తిరుపతి వెంకటేశ్వరుల పుట్టుక 85-86-87
75. బసవా ! 88
76. ఏమి సేతన్నా ! 89-90
77. ఏమి లేదన్నా ! 91-92
78. శివగోవిందా ! భజగోవిందా ! 93-94
79. గురు శిష్యుల సంవాదం 95-96
80. ఎవరన్నా ? 97-98
81. ఏమాయే ఏమాయే ? 99
82. చిల కేది రన్నా ! 100

83. మొగుడంటే ఆత్మ ! 101-102
84. నాదేమి బ్రతుకు ! 103-104
85. నందామయా ! 105
86. బ్రహ్మ మన్నడు ! 106
87. జన్మమె మారు ! 107
88. తత్త్వ జ్ఞానము 108-109
89. మహా దేవా ! 110
90. చెంగాలమ్మా ! కాపాడమ్మా ! 111
91. హరి హరీ ! 112

# నీ మహిమ తెలియనైతి!

శ్రీరామ రామయనెడి - నామంబె తెలియనైతి।
నేనెంతో పాపినైతి - నీ మహిమ తెలియనైతి॥

శ్రీరామ రామ రామా!

తగ తొమ్మిది మాసములు తల్లి గర్భములో నుండి
మల మూత్రముల యందు మసలుచు నుంటి రామా!

శ్రీరామ రామ రామా!

బాల్యప్రాయము నందు ఆట పాటల యందు
కాలంబు గడిపి నేను పెను కంపలో పడితి రామా!

శ్రీరామ రామ రామా!

పడుచుప్రాయము లోనె పర స్త్రీల కుక్కనై నే
మోహాంధకారమునను మూరుండ నైతి రామా!

శ్రీరామ రామ రామా!

తల్లి తండ్రి ఆలు బిడ్డ నా వారని నమ్ముకుని
పలుమారు వెతల నొంది పలవించినాను రామా!

శ్రీరామ రామ రామా!

# భగవంతా ! నీదే భారమురా !

భగవంతా ! నీదే భారమురా ! నా
బాధ తప్పించ నీవార మందుమురా !

భగవంతా !

దీపము లేనట్టి యిల్లు మా
రాములు లేనట్టి గుళ్లు

భగవంతా !

కుంకుమపూ వన్నె ఛాయ కలిగి,
కుందనపు మహలున కూర్చుండు తండ్రీ !

భగవంతా !

సుట్టు శత్రులు మధ్యమందు
సుక్కి సిక్కితి నీ దయ చూడు

భగవంతా !

నా వల్ల నేరము లేదు, కావ
నీ వుంటే, చాలు భగవంతా !

భగవంతా !

## ఈశ్వరున కెరుక !

ఎవరి గతి ఎటుల నున్నదో ఈశ్వరున కెరుక !
ఎవరి ప్రాప్త మెటుల నున్నదో !

ఎవరి ప్రాప్త మెటుల నున్నదొ
ఎగసి ఎగసి పడుటె కాని,
అవనిలొ ఇపుడు కర్మ మను
భవించక తీరదయ్యొ ! ॥ ఎవరిగతి ॥

దండిశూరులైన పంచ
పాండవులు తమ రాజ్యమిడిసి
దండ కారుణ్య మందు
వుండలేద ఎండలో ? ॥ ఎవరిగతి ॥

రావణేశుని లంకలోన
రామచంద్రుని భార్య సీత
దేవికి, దేవేరికైన,
ఏరికీ చెరదప్ప దయ్యయ్యొ ॥ ఎవరిగతి ॥

అంత సత్యవంతుడు హరి
శ్చంద్రుడు తన భార్య నైనను
పంత మిడిసి కాటికాడ
కొలువు చేసి యుండె నయ్యయ్యొ ! ॥ ఎవరిగతి ॥

సృష్టి కరత కృష్ణమూరితి
సుకముచే తన యింట నుండగ
దీక్షగా రాఘవుల చేత
ఘన వాలిని హతమార్చి రయ్యయ్యొ ! ॥ ఎవరిగతి ॥

# రాధా మనోహర !

రాధా మనోహర ! రావేలర తండ్రీ !
బోధ వినోద నా బాధ మాన్పరా తండ్రీ !

రాధా మనోహర !

దుష్ట కేతుడు నన్ను నష్టము సేసేను
ఇష్టమైన సతిని ఎడబాయ జేసేను

రాధా మనోహర !

సాదు హృదయమును బాధింతువా తండ్రీ !
కందర్పజనక ! నీ కరుణ చూపర తండ్రీ !

రాధా మనోహర !

# శ్రీకృష్ణదేవుడు

వింతగను శ్రీకృష్ణదేవుడు
ఇంతులతో జలకంబు లాడియు,

మధ్య సంధ్యా వందనములు
బాయగా దొడగే ॥

॥ వింతగను ॥

ఇచ్చటార్ఘ్యము లిడుచు చుండగ
వచ్చి, ఋషులును చూచు చుండగ

అర్చకుని దోసిటిలో బడియే
నీమ మిప్పుడు కలిగే ॥

॥ వింతగను ॥

ఏమి, యుద్ధవ, సొల్లు ఇదియేమి
స్వామి నేనని తెలియకను, నే

అర్చకుని దోసిటిలో బడియే
నీమ మిప్పుడు కలిగే ॥

॥ వింతగను ॥

# చెప్పలేదంటనక పొయ్యేరు !

చెప్పలేదంటనక పొయ్యేరు, జనులార, గురుని
చేరి మ్రొక్కితె బ్రతకనేర్చేరు !
చెప్పలేదంటనక పొయ్యేరు,
తప్ప దిదిగో గురుని వాక్యము !
తప్ప తొవ్వల పొయ్యేవారిని
సప్ప రించక మ్రింగు శక్తులు ॥
ఏమొ ఏమొ అనుచయున్నారు ; ఎందెందు చూచిన
యముని పురికే నడవ మందురు ; అదీగాక కొందరు
గొప్పతనముల మోసపొయ్యేరు !
బుగులు బుగులు బుగులు
బుగులు పుట్టి రేగిన పిమ్మట
దిగులు పడుచు ప్రజలు బాల
దిక్కులేని పక్షు లగుదురు ॥
జోక తోడుత తల్లి పిల్లలు
జోడు బాసీ అడవి యందు
కాకి శోకము తీర్చిప్రజలు
కాయ గసరులు నమిలి సత్తురు ॥
కేకవేసి ప్రాణ మిడుతురు, రాకాసి మూకలు
కాక బట్టి కల్వరింతురు
ఆకాశము ఎర్రనౌను,
ఆరు మతములు ఒక్కటౌను.
లోక మంతా, జనులు, సామీ !
నీరు నిప్పులో మునిగి పోదురు ॥

# శివ శివ అని భజియించెడు వారికి

శివ శివ అని భజియించెడు వారికి
చిత్తము ఇలపై ఎక్కడిది ?
అవివేకంబున తిరిగెటి వారికి
ఆత్మ విచారం బెక్కడిది ? ॥ శివ శివ ॥

పెద్దలు తెలియని పెళుసు మానుకి,
మొద్దుగాక బుద్దెక్కడిది ?
గద్దరి చేతలు మానని మోటుకు,
గంగ స్నానం బెక్కడిది ? ॥ శివ శివ ॥

దాన ధర్మము సేయని లోభికి
దయ గుణ కనికర మెక్కడిది ?
మాన హీనులకు దుర్మార్గులకు
మంచి నడవ డింకెక్కడిది ? ॥ శివ శివ ॥

తిండిపోతునకు కుండమీది మతి
దేమునిపై మనసెక్కడిది ?
పరగ రోతల ఊరపందికి
పరమాన్నము కొరతెక్కడిది ? ॥ శివ శివ ॥

ఇరుగు పొరుగు కడకేగేవారికి
ఇంటిమీాద జో లెక్కడిది ?
మురికి జలములను తాగెటి కప్పకు
బెల్లము నీరు తీపెక్కడిది ? ॥ శివ శివ ॥

# పుత్రుడు - శత్రుడు !

ఇల తలిదండ్రులు తొలిదైవం బని
తలచిన వాడే పుత్రుడు !
కలిమి బలిమి గలదనియు బడాయి
చేసిన వాడే శత్రుడు ॥

ధన ధాన్యంబులు దెచ్చి కుటుంబము
జరిపిన వాడే పుత్రుడు !
వినయము లేకను ఇతరులతో
పోరాడిన వాడే శత్రుడు ॥

పెద్దల సేవలు చేసి సమిష్టిగ
వుండిన వాడే పుత్రుడు !
అంతు తెలియకను పెద్దలతో
వాదించిన వాడే శత్రుడు ॥

పంచ వింశతి తత్త్వములను
యోచించిన వాడే పుత్రుడు !
కొంచెములో శ్రీ విష్ణుదేవుని
వేడని వాడే శత్రుడు ॥

ఎందుకొచ్చె నర జన్మంబని
యోచించిన వాడే పుత్రుడు !
అందరిలో అపకీర్తి దెచ్చి
దుఃఖించిన వాడే శత్రుడు ॥

ఆలితోటి సంసారము చేసి
ఏలినవాడే పుత్రుడు !
కాలము గల పరస్త్రీల తోటి
భోగించిన వాడే శత్రుడు ॥

ఎరుపు తెలుపు నలుపులో గురురాయని
ఎరిగిన వాడే పుత్రుడు !
నర శరీరంబున దేహము స్థిరమని
నమ్మిన వాడే శత్రుడు ॥

అష్టమదంబులు గొట్టి అగ్గురిని
కట్టిన వాడే పుత్రుడు !
వాసిగాను నారాయణ భావము
నెరిగిన వాడే పుత్రుడు !

ఇష్టముతో శ్రీ విష్ణుదేవుని
వేడని వాడే శత్రుడు ॥

# సారస నేత్రుడరా !

బ్రహ్మ మానస పుత్రుడరా ! శ్రీ
ధాముని పాదములు పూని స్మరించేటి

సారస నేత్రుడరా !

కరమందు వీణయు మురియుచు బట్టియు
సరస తారక మంత్రం సాధించె వాడరా !

సారస నేత్రుడరా !

అయిదైదు నూరు ఇరవై అయిదు తత్వాల కన్న
అంటక నుండేటి ఆపజ్యోతి బ్రహ్మ

సారస నేత్రుడరా !

సూపులో సూపు చూసి, తేప తేపకు జ్యోతి
ఆపి, మానసము నందు నిల్పిన వాడ

సారస నేత్రుడరా !

పొందుగ శంభు పురమందున మల్లికార్జు
నంటక నుండేటి ఆపజ్యోతి

సారస నేత్రుడరా !

# రాముని మాటలు

శ్రీరామచంద్రుడ, సీత సమేతుడ - ద్వారపాలా !
నే - ఆరావణుని ద్రుంచి అతివను దెచ్చితి ,,

పుష్యరాగంబున భుజ కీర్తులు మెరయ ,,
నే - పాలలోచన సతి పడతులు దెత్తురు ,,

వజ్ర వైడూర్యముల వన్నెల మొలకట్టు ,,
నే - వజ్రిని మించిన వైఖరి తేజుడను ,,

నవరత్న మకుటము భువనము ఇత్తుర ,,
నే - అశ్వము తోడుత హారాలు శోభిల్ల ,,

శంకినీ ఢాకినీ శార్దూలములు రోరి ,,
నే - ప్రాబల్య తేజుడ బ్రహ్మాండ నాథుడ ,,

కోటి సూర్య కాంతి మేటి కిరీటమందు ,,
నే - బ్రహ్మాండ తేజుడ బ్రహ్మాండ నాథుడను ,,

నే - రాహు రాహు రాహు సూర్యుడ రోరి ,,
నే - భువన యాత్రంబులు పూని నేలిన వాడ ,,

# వరహావతారం

ధర్మనందనుని తమ్ముడను    ద్వారికా
సహాధర్ముడ నే అర్జునుడను    ,,
అందు కొరకే ఫాలాక్షుడను    ,,
అమరసతి వనమే గాంచితి    ,,
అయ్యోధ్యుని దృష్టికొరకై    ,,
నే - పాశపతాస్త్రమే కొంచి    ,,
ముంచి రక్కాసురుని గాంచితి    ,,
నే - త్రిపుర పురమే కూలనేసితి    ,,
పొందుగ ఈశని నే భాసించి    ,,
నే - సందియము లేక వుంచితి    ,,

## సీతాభిరామా !

నాలుగు వర్ణాల కాయన్నా సీతాభిరామా !
నారలేనిది పూత బూసెన్నా సీతాభిరామా !

మూడు కాళ్లది ముసిలి దుండు
నడినెత్తిని బోడిగుండు
వండి నన్నం కడకు బెట్టి
వట్టి జొన్నలు పారమింగెన్న ॥

తెలిసినోనికి తెలివి వుందన్న
తెలియనోనికి మదన చిక్కన్న ॥

ఏడు రాజ్యము లెల్లతిరిగి
వేదబ్రాహ్మణు నడిగిచూచితె

దాని భావం బట్ట బయలు
దాని పేరే జడిగెం గిన్నెన్నా ॥

ముక్కు మొగములేని పక్షి
ముప్పయ్యారు గుడ్లు బెట్టే
డెబ్బైయ్యారు సుట్లు దిరిగే
ఇరవైయ్యారు పిల్లలెలేపే

దీని యర్థ మేమొ గాని
తెలుసు కోండి జ్ఞానులైతే !
దీని పేరే కుమ్మరి సారె ॥

# దీని భావము తెలియురా!

కొండొండోరి సెరువుల కింద, సేసిరి ముగ్గురు ఎగసాయం
ఒకడికి కాడి లేదు, రెండు దూడలేదు
కాడి దూడ లేనెగసాయం, పండెను మూడు పంటలు
ఒకటి వడ్లు లేవు, రెండు గడ్డి లేదు
వడ్లు గడ్డి లేని పంట, ఇశాఖపట్నం సంతలొ పెడితె
వట్టి సంతే కాని, సంతలో జనం లేరు
జనంలేని సంతలోకి, వచ్చిరి ముగ్గురు షరాబులు
ఒకడి క్కాళ్లు లేవు రెండుకి సేతుల్లేవు
కాళ్లు సేతులు లేని షరాబులు, తెచ్చిరి మూడు కాసులు
ఒకటి ఒల్లా వల్లదు, రెండు సెల్లా సెల్లవు
ఒల్లా సెల్లని కాసులు తీసుకు, ఇజయనగం ఊరికిబోతె
ఒట్టి ఊరేగాని, ఊళ్లో జనం లేరు
జనం లేని వూళ్లోను, వుండిరి ముగ్గురు కుమ్మర్లు
ఒకడికి తల లేదు, రెండుకి మొలలేదు
తల మొల లేని కుమ్మర్లు, చేసిరి మూడు భాండాలు
ఒకటికి అంచు లేదు, రెంటికి అడుగు లేదు
అంచు అడుగు లేని భాండాల్లొ, వుంచిరి మూడు గింజలు
ఒకటి వుడక వుడకదు, రెండు మిడక మిడకదు
ఉడకని మిడకని మెతుకులు తినుటకు, వచ్చిరి ముగ్గురు సుట్టాలు
ఒకడికి అంగుళ్లేదు, రెండు మింగుళ్లేదు
అంగుడు మింగుడు లేని సుట్టాల్, తెచ్చిరి మూడు సెల్లాలు
ఒకటి సుట్టు లేదు, రెండు మద్దెలేదు
దీని భావము తెలియురా!

# తెల్సుకోండి జనులార!

చెప్పలేని భూముల మీద చేసిరి మూడు సెర్వు కుంటలు
రెండు నిండాన లేదు ఒకటి యెండే పాయే
ఎండని గిండని సెర్లమీదికి వచ్చిరి ముగ్గురు కాపూలు
ఇద్దరికి యవసాయం లేదు ఒకరికి యెద్దే లేదు
ఎద్దు యవసాయం లేని కాపులు చేసిరి మూడు బిగాల హొలము
దుక్కి దున్నానె లేదు, మొల్క హల్కాన లేదు
అల్కని మిల్కని సేనుతైతే కోసిరి రాసులు వేసిరి గాని
ఒట్టి వడ్లేకాని వడ్లకి గడ్డే లేదు
గడ్డి వడ్లు లేని వూరికి వచ్చిరి ముగురు కుమ్మర్లు
ఇద్దరికి సేతూలు లేవు ఒకరికి మొకమే లేదు
సేతులు మొకము లేని కుమ్మర్లావిరి మూడు కుండలు
రెంటికి అంచులె లేవు ఒకదాని క్కడుగే లేదు
అంచు అడుగు లేని కుండలొ ఏసిరి మూడు బియ్యపు గింజలు
రెండు వుడకానలేదు ఒకటి మిడుకాన లేదు
ఉడుకని గిడుకని బువ్వాలకు వచ్చిరి ముగ్గురు సుట్టాలు
ఇద్దరు తినాన లేదు ఒకడు ఒల్లాన లేదు
తినని ఒల్లని చుట్టాలు తెచ్చిరి మూడు అసరబ్బీలు
రెండు సెల్లాన లేవు ఒకటి ఒల్లాన లేదు
సెల్లని ఒల్లని అసరబ్బీలు మరొక్క వూరికి అంపిస్తే
వట్టి ఊరేకాని ఊళ్లో మందేలేరు
మంది గింది లేని వూరది తెల్సుకోండి జనులార
తెల్సుకోండి జనులార తెలివితో మనలండి.

# సాలె కుమ్మరి

సలుకని బొలుకని సాలె కుమ్మరి సేసెర మూడు కుండలన్నా
ఒకదాని కంచే లేదు రెండిటి కడుగే లేదు
అంచు అడుగు లేని కుండల పోసిరి సోలెడు బియ్యమన్నా
అద్దెడు వుడికి పాయె అద్దెడు మాడిపోయే
ఉడికి ఉడకని అన్నానికి వచ్చిరి ముగ్గురు సుట్టాలన్నా
ఒకడు తిననే పాయే ఇద్దరు అలిగేపోయే,
తినని బొనని సుట్టాలకు ఇచ్చిరి మూడు బరెగొడ్లన్నా
ఒకదానికి కళ్లు లేవు రెండిటికి పళ్లు లేవు
పళ్లు - కళ్లు లేని బరెగొడ్ల బట్టి అలికిరి మూడు వరిమళ్లన్నా
ఒకటి ఎండే పాయే రెండు గీసే పాయే
పండి పండని వరిగడ్డి గొయ్య వచ్చిరి ముగ్గురు కూలోళ్లన్నా
ఒకదానికి కొడవలే లేదు ఇద్దరికి సేతులే లేవు
కోసి కొయ్యని వరిగడ్డి దోయా ముగురు దొంగలన్నా
ఒకనికి కట్టనే రాదు ఇద్దరికి ఎత్తనే రాదు
కట్టి ఎత్తని దొంగలు పట్ట వచ్చిరి ముగ్గురు పోలీసులన్నా
ఒకనికి ఉరకనే రాదు ఇద్దరికి పట్టనేరాదు
ఉరకని పట్టని పోలీసులకు ఇచ్చిరి మూడు జాగీరులన్నా
ఒకడు ఇంటికి కర్త ఇద్దరు మంటికే కర్తా ॥

# కనీ వినీ ఎరుగని వింతలు!

కని విని ఎరుగని వింతలు జెప్పగ వచ్చిరి ముగ్గురు పెద్దలు;
ఒకనికి ఊరు లేదు, ఇద్దరికి పేరు లేదు!

ఊరు పేరు లేని పెద్దలు అటు నిటు దిక్కులు పరకాయిస్తే,
జాగ కానరాదు; సెపితే యిన రాదు!

కందన వెల్లి కాల్వగట్టున, సాలుకు రాబడి గుణించి చూస్తే,
రాబడి సున్నకు సున్న, పోబడి హళ్లికి హళ్లి!

హళ్లికి సున్నకు పెళ్లి సేయగ వచ్చిన మూడు రూపాయల్లో,
ఒకటి సెల్లా సెల్లదు, రెండు వల్లా వల్లదు!

వల్లని సెల్లని రూపాయలతో, ముద్దుగ మూడు మేడలు కడితే,
ఒకటికి గోడ లేదు, రెంటికి కప్పే లేదు!

గోడలు కప్పు లేని మేడలకు, మద్తవి రెండు మంచాల్ దెస్తే,
ఒకటికి కోళ్లు లేవు, రెంటికి తాళ్లు లేవు!

తాళ్లు కోళ్లు లేని తఖ్తుపై, కళ్లు కానని పెద్దలు కూర్చునీ,
ఒకడు కదలా కదలడు, ఇద్దరు మెదలా మెదలరు!

కదలని మెదలని పెద్దల పొగడగ వచ్చిరి ముగ్గురు భట్లోళ్లు,
ఒకనికి మాట రాదు, ఇద్దరికి మతే లేదు!

# విన్నవారికి కలుగు పుణ్యములు

నాదాపనాదాలు నంబ వెళ్లారు స్వామి,
వేదాంత సారాన వేరు గావించె,
పరమాత్మ డను పాది గావించెర స్వామి,
విష్ణూ త్రైమూర్తులు విత్తనము ఏసీ,
మొదటి మంత్రము చేత మోమేరు పరసీ,
తిరు మంత్ర మనియేటి తీగ గాయించె,
హరి మంత్ర మని యేటి అల్లు గాయించె.
ఆకింత నలుపేమి, పూలు తెలుపేమి ?
తిరునాళ్ల హొయ్యేటి నాయన్నలారా !
తిరునాళ్ల నిధి మీద చెట్టే మొలిసిందిర !
చెట్టు మీదవి రెండు పక్షులున్నాయి,
చెట్టు మీదవి రెండు పక్షులున్నాయిర సామి !
పక్షూల పేరేమి చెట్టూ పేరేమి,
పక్షూల పేరేమి చెట్టూ పేరేమిర సామి !
పరమ యోగులు రెండు పక్షు లైనాయి,
పరమ యోగులు రెండు పక్షు లైనాయిర సామి !
హరి మంత్రం తిరుమంత్రం ఆ చెట్టు పేరూ,
హరి మంత్రం అనేటి ఆ చెట్టూ పేరుర సామి !
పాట పాడిన వోరికి, విన్న వోరికి,
కలుగును పుణ్యాలు, తొలగు దోషాలుర సామి !

# మాయ జీవమా !

జీవమా ! మాయ జీవమా ! నీ కెంత తెల్విన,
త్రోవ తెలిసి నడువ వేమి ?

కావరమ్ము‌ను అణచి, సద్గురుని
భావమందు నిలుప వేమి ?

ఆశలనే అహము విడిచి,
ఆశతో శ్రీరామ భజన చేయవే !

నాశికాగ్రము నందు జేర్చి,
దాశరథీ యనవే !

నీతి మార్గములను వెదకి,
నీ అవస్థ లన్ని విడచి,

వ్రాత ఫలము దెలుసుకుని,
వాక్కు మూసి, ధ్యాన మాడవె !

# తెలుసుకోండి తెలుసుకోండి !

అమ్మ ! ఒంటి కొమ్ము బొల్లావు పాలిస్త నన్నాది
తెలుసుకోండి తెలుసుకోండి !

అమ్మ ! అడుగు లేని దాకలోను అరబోసె నన్నాది - ,,
నాలిక లేని పిల్లొచ్చి నాకి పోయె నన్నాది ,,

నాలిక లేని పిల్లికి నక్కతోలు బగిరంట ,,
నక్క తోలు బగిరికి చింత నిప్పు అగ్గంట ,,

చింత నిప్పు అగ్గికి వడగళ్ల వానంట ,,
వడగళ్ల వానకి వంకరటింకర పొలమంట ,,

వంకర టింకర పొలాన మొండి గేదె మేతంట ,,
మొండి గేదె మేతకు మూడు కాళ్ల దొంగ డంట ,,

మూడు కాళ్ల దొంగడికి ఆరు కాళ్ల గుఱ్ఱ మంట ,,
ఆరు కాళ్ల గుఱ్ఱానికి గుంగారు కళ్లె మంట ,,

# దీని అర్థమేమొ!

మొదలు ఒక్కటి నాలుగు పంగలు
రెండు పూతలు మూడు కాతలు
పండుకు పన్నెండు పూతలు
మున్నూటర్వై ఆకు లుండును

భావ మేమొ తెలియండీ!
దీని అర్ధ మేమొ కనండీ!

వెయ్యి బురుజుల కోట యున్నది
ఏడు ఏరుల బారు చున్నది
ఎగిరి పొయ్యే గుఱ్ఱ మున్నది
ఎల్లి పొయ్యే బాట వున్నది

భావ మేమొ తెలియండీ!
దీని అర్ధ మేమొ కనండీ!

కొండల నడుమ కొంగ వున్నది
కొంగ ముక్కులో లోక మున్నది
కోటి దీపాలు వెలుగు చున్నవి
కోరిన వారికి ఫలమె వున్నది

భావ మేమొ తెలియండీ!
దీని అర్థ మేమొ కనండీ!

నల్ల నల్లని పక్షి ఒక్కటి
నడి నెత్తిని రెక్క లుండును
రెక్కలుండి ఎగర నేరదు
కాల్లుండి నడవ నేరదు

భావ మేమొ తెలియండీ !
దీని అర్థ మేమొ కనండీ !

మేగము లేనిది వర్ష మున్నది
మేకలైటు మేపు చున్నది
మేగము లోనె మేయు చున్నది
మేలి మైన భోగ మున్నది

భావ మేమొ తెలియండీ !
దీని అర్థ మేమొ కనండీ !

ఆరు కొమ్ముల ఏను గున్నది
ఐదు కోతుల మేపు చున్నది
ఆవలీవల చూచు చున్నది
అలిశ మైన ఆటాడు చున్నది

భావ మేమొ తెలియండీ !
దీని అర్థ మేమొ కనండీ !

పదారామడ పట్న మున్నది
పాపల నడుమ లింగ మున్నది
పాము శిరమున పండు వున్నది
పరమ భక్తుల కెరుక వున్నది

భావ మేము తెలియండీ !
దీని అర్థ మేమొ కనండీ !

# పోతులూరో శివ పోతులూరు !

పోతులూరో శివ పోతులూరు !
కాయలూరో శివ కాయలూరు !

బోడోడు ఒకడు, పొట్టోడు ఒకడు,
పొడుగంటో డొకడు, సార్లో డొకడు,
నరాలో డొకడు, నారవో డొకడు,
మట్టూర బొకు లున్నవా డొకడు

॥ పోతులూరో ॥

బోడోడు కోడిగుడ్డు, పొట్టోడు గుమ్మిడి కాయ,
పొడు గంటోడు పొట్లకాయ, సార్లోడు బీరకాయ,
నరారోడు సిక్కుడుకాయ, నారవోడంటే కొబ్బరికాయ,
సుట్టూర బొకులున్న వాడు, వంకాయ !

॥ పోతులూరో ॥

ఏసింది ఏటియా కట్టేసిం దేటియా
ఇడిసి పెట్టిం దేటియా లాగినా యేటియా
కారినీ యేటియా కమ్మినీ యేటియా

॥ పోతులూరో ॥

ఏసింది కట్టు గర్ర, కట్టింది ఆవుర,
ఇడిసి పెట్టిం దూడర, లాగినాయి సన్నకట్లు,
కారినయి పాలుర, కమ్మినయి సేతులు !

॥ పోతులూరో ॥

నిలబడ్డ దేటియ ఏసింది ఏటియ
ఎక్కింది ఏటియ గీసింది ఏటియ
కట్టింది ఏటియ కారింది ఏటియ
కట్టింది ఏటియ తాగింది ఏటియ !
డొంకలొ పెట్టిం దేటియ తాగింది ఏటియ !

నిలబడ్డది తాటిసెట్టు ఏసింది నిచ్చెనర !
ఎక్కినోడు మనిసిర గీసింది కత్తెర !
కట్టింది లొట్టిర ! కారింది కల్లుర !
కట్టింది పాయర ! తాగింది కల్లుర !
డొంకలొ పెట్టింది పాయర, తాగింది కల్లుర !

పోతులూరో శివ పోతులూరు !
కాయలూరో శివ కాయలూరు !

## యాగంటి లింగా !

సూర్య చంద్ర వహ్ని నడుమ
శౌర్యమనే చిలుక గంటి,
సూర్య దీప్తి గాయు చుండగ - యాగంటి లింగా !
చూడచూడాశ్చర్య మాయెర !

కాంతాల పాలెము లోన
చింతమాను పుట్టె గదర
చింత అనలు కొనలు సాగనా - యాగంటి లింగా !
చింత పూసి పండు పండేర !

కాన రాని అడవి లోన
వాన లేని మడుగు నిండెర !
వాన లేని మడుగు మీదను - యాగంటి లింగా !
మానరాని అగ్ని పొడమేర !

ఆకు లేని అడవి లోన
తోక లేని మృగము పుట్టె !
తోక లేని మృగము కడుపున - యాగంటి లింగా !
ఈక లేని పక్షి బుట్టేర !

# దేవుడొక్కడే!

ఒక్కడే, దేవు డొక్కడే, అన్ని మతముల
కొక్కడే, హరి తానొక్కడే!

ఒక్కడే పరమాత్మ రూపుడు,
ఎక్కడెక్కడ వెతికి తిరిగిన :
నిక్కముగ నాల్గు దిశలు వెతికి,
మక్కువతో చరియించు వాడు - ఒక్కడే!

రాము డన్న ఒక్కడే
రహీ మన్న ఒక్కడే
రామ్ రహీముల రహస్య మెరిగెతె,
రమ్యముగ నేలేటి దేవుడు - ఒక్కడే!

అల్లా యన్న ఒక్కడే
అల్ల హరన్న ఒక్కడే
అల్లా హరి అంతు తెలిసితె,
అందరిని యేలేటి దేవుడు - ఒక్కడే!

నంద నందను డొక్కడే
ఆనంద రూపుడు ఒక్కడే
అందముగ అపరెడ్డి పల్లెలో
అక్షమాంబగు రక్ష నేసడు - ఒక్కడే!

# మళ్లీ జన్మంబు కల్ల!

కల్మ యేలా యిలా యిల్లల్లా మళ్లీ
జన్మంబు కల్లా సేనొల్లా!

పాల లోపల ఘృత మున్న చందంబు,
ప్రాల మందున పారు డన్న శబ్దంబు
మూల మెరిగింది గురుపూజ ఫలితంబు
ఇలను సర్వాత్మ తానన్న సత్యంబు!

మించి తత్వంబులో ప్రవేశించె
కంచు నాదంబు రీతి ప్రమోగించె
సంచితా కర్మముల తా దృంచె
ఎంచ దానట్టి కడకండ్ల మెలిగించె!

కాను కానన్న దాన్ని తను కన్నా,
రాను పోనన్న దాన్ని విను గొన్న,
మాను యీ తనవు యీ మాయ దనుకున్నా
వున్నదే యీ వసంతపుర మన్నా!

సకల జీవుల తాను విలసిల్లు
వికలమును కాని మనస్సు గురుపాలు
ఏకమై వున్నదంత యిది మేలు
అక్కే అల్లాజి నోటి వాక్యాలు!

# రామ నామం!

రామ నామం నోటరా, తలు
వాని జన్మం భూమిలో వ్యర్థమ్మురా!

రామ రామ రామ రామ రామ రామ యనకపోతే,
ఏమి జన్మం వాని జన్మం ఎంచరాని శునక జన్మం!

పుడమిలో ఏ ప్రొద్దురా తలు
వాక పోతే అడవిలో పెను మొద్దురా!

చెడ బడ వదిరేటి జన్మం చెప్పరాదు కాకి జన్మం!
గడ బడ వదిరేటి జన్మం గబ్బిలం బంటి జన్మం!

కొంచె మంత చదువురా! వ
చ్చీన అల్పుడు కొండ లెక్కి పాడురా!

మంచమున్ని నల్లు లుంటే మానవులకె అసుకము,
కొంచెగాళ్ల వేలు కూడితె కొనకు మంచపునల్లులనుకో!

బుద్ధి మంతుడ వైతెరా! జీవుడ! నీ వ
బుద్ధి పాలై పోకురా!

కొద్ది లోపల రద్ది వచ్చుర, వద్దు సంఘం బుద్ధిమంతుడ!
సుద్ధ మొదుల కూడితే నీ పెద్ద తనముకు నష్టమొచ్చును!

# మాయ బ్రహ్మము !

మాయ బ్రహ్మము చేసిన తొమ్మిది వాకిళ్లు
మంచిగ తోవుండు చిలుకా !

ఎన్నాళ్లు బ్రతికిన ఏమి స్రామ్యాజ్యం,
కొన్నాళ్లే, ఓ రామ చిలుకా !

అన్న లున్న రాని, తమ్ము లున్న రాని,
హెచ్చుగ తిరుగకె చిలుకా !

భూము లున్నవని, బ్రరే లున్నావని
చూసుక మురియకె చిలుకా !

కుక్కి మంచము లోన కూల బడ్డప్పుడు
దిక్కెవ్వరే రామ చిలుకా ?

కట్టెలె చుట్టాలు, నిప్పులె బాంధవులు
కాడు కన్నా రామ చిలుకా !

వెంటానె పది మంది మోసేటి నలుగురు
సామ్రాజ్య పదవితో సాగనంపరె, రామ చిలుకా !

బాకు రంపమున నిను ఖండించె టప్పుడు,
దిక్కెవ్వరె రామ చిలుకా ?

తలుపు దగ్గరబెట్టి పిల్లి పొంచున్నాది,
తప్పించుకో రామ చిలుకా !

# రామ ! నే మ్రొక్కెద బ్రోవ !

ఎక్కడ వున్నవో ఇక్కడ రావా !
చక్కని రామ ! నే మ్రొక్కెద బ్రోవ !
ఒక్కసారి వచ్చి నీవు నన్ను
రక్షించు మనుచు నే వేడుచుంటిని,
చక్కనిరామ ! సరసకు వచ్చి
మక్కువతొ పాలించవయ్య నను ॥

నీ దాసుడ నని నే దలచితి రామా !
దయతో నను గావుమ గుణధామా !
భాసురాంగ ! నీవు నన్ను గాచే
కర్త వనుచు నమ్మియుంటిని,
దోష మెల్ల బోను నీదు కాళ్లకు
దోసి లొగ్గి మొక్కు చుంటి నెప్పుడు ॥

ఇల చిప్ప కుర్తీశ లక్ష్మణ
దాస పోష, నీ దరిశన మీయవ !
భరతాగ్రజ, ఈ భక్తుని పైన
భార ముంచి, నా నేర మెన్నకను
కావ వేర, కౌసల్య కుమారుడ !
దానవులను దండించిన వాడవు !

## చిత్తము చెడునుర !

విల్లర రాళ్ళకు మొక్కుచు నుంటే
చిత్తము చెడును, ఒరే ఒరే !
చిత్తము నందున చిన్మయ జ్యోతిని
చూచుచు నుండుట సరే సరే !

ఒక్క పొద్దులని ఎన్నుచు నుంటే
ఒనరుగ చెడుదువు ఒరే ఒరే !
ఏకమైన ఆ వైభవ మూర్తిని
చూచుచు నుండుట సరే సరే !

నీళ్లలో మునిగి గునుగుచు నుంటే
నిలకడ చెడునుర ఒరే ఒరే !
నీలో వుండే నిర్మల జ్యోతిని
చూచుచు నుండుట సరే సరే !

బోధ గురువుల పంతను చేరితే
భావము చెడురా ఒరే ఒరే !
భావము నందున బ్రహ్మ జ్ఞానము
చూచుచు నుండుట సరే సరే !

భూములు అడవులు తిరుగుచు నుంటే
బుద్ధులు చెడునుర ఒరే ఒరే !
బుద్ధిలో నుండే పున్నమ చంద్రుని
చూచుచు నుండుట సరే సరే !

వీరయ్య చెప్పిన వాక్కును నమ్మితె
వివరము తెలియును ఒరే ఒరే !
వివరము నుండే విగ్రహమూర్తిని
చూచుచు నుంటే సరే సరే !

# ఏమని చెప్పేది లోకులకు !

ఏ కులమని నను వివర మడిగితే
ఏమని చెప్పేదు లోకులకు - ఈ

లోకులకు పలుగాకులకు
దుర్మార్గులకు ఈ దుష్టులకు

ఫాల భాగమున యీలలు పాడుచు
భావము గన్నది నా కులము

మూలము దెలిసిందీ కులము
బ్రహ్మం దెలిసిందీ కులము ॥

మింటి లోపలను యిల్లు కట్టుకుని
మంట లోపల రాట్నం బెట్టుక

కంటి లోపల కదురు పెట్టుకుని
ముక్కు లోపల ఏకు బెట్టుకుని

చెవిలో బాక చేతికి దీసుక
నారాయణ యను నరము తీసుకుని

అష్టాక్షరి యను తడిక వేసుకుని
పంచాక్షరి యను పంచ తీసుకుని

తధిమి తధిమి ధిమి గుబ దెబ గుబ దెబ
ఏకిన కులమే మా కులము ॥

# మనసా !

ఇల్లు వాకిలి నాది
ఇల్లాలు నాదనుచు
ఏల భ్రమసితివయ్య మనసా !

కాలునీ వలలోను
కానకను జిక్కితివి
కడతేరుటే త్రోవ మనసా !

తనయులు చుట్టాలు
తన వారె యని నమ్మి
తలపోయకే వెర్రి మనసా !

తనవు విడిచి వెళ్లే
సమయంబు లోపల
తన వెంట రారెవరు మనసా!

ఆరు మూడిట తేరి
ఆ తేజమూ గని
ఆనందము గనవె మనసా !

మేటి స్థానము లోను
మేటి స్థానము నందు
మాటి తప్పక చూడు మనసా !

# ఏమంటరు ?

ఏమంటరు మీరు కాదంటర ?
నేనంటె మీ కింత కోపంబయా !

బుద్ధ దేవుని భువిలో పుట్టి యుండిన మనము
బుద్ధి కలిగిన వాడు హరుడేనయా ॥

పెద్దలు కొందరు సుద్దు లెన్నో జెప్పు
పెద్దల బుద్ధులే మారేనయా ॥

మంటి కుండల వండి మనమంత భోంచేసె
మా మంచి కాలమది పోయిందయా ॥

ఇస్టీలు పాత్రములో ఇంపుగను భోంచేసి
వింతైన వ్యాధులు పొందేరయా ॥

అత్తలను కొట్టేరు అల్లరులు జేసేరు
మొగని మీద మొద్దు లేసీరయా ॥

అత్తలకు పీటలు కోడళ్లకు మంచాలు
కొడుకు తల్లిని కొట్ట బోతాడయా ॥

అరవై ఏండ్ల వానికి ఆరేండ్ల పసిబాల
ఎదురు చెప్పే కాల మొస్తుందయా ॥

గొప్ప వారల మంటు తప్పులెన్నో చేసి
గిరి గింజ గుల్లువలె దాగీరయా ॥

లేని తప్పులు కొన్ని లెస్సగా కనిపెట్టి
ఇతర వారి తప్పు లెన్నేరయా ॥

# శివ గోవింద !

శివ గోవింద గోవిందా రామ !
భజ గోవింద గోవిందా రామ !

సత్యమ్ము పోయింది సముద్రాము చేరింది
అపు సత్తెకాలమ్ము వచ్చింది బ్రహ్మయ్య !

ములుక చెట్టు కింద ముల్లంగి వోలింది
ముసల వోనికి మనువు లొస్తాయి బ్రహ్మయ్య !

రండ ముండలు ఏలె రాజ్యము ఏలూట
రాజుల్ల పట్నాలు ఇడువాలె బ్రహ్మయ్య !

ఆరేండ్ల బాలికకి మూడేళ్ల బాలునికి
ముచ్చాట కాలము వస్తూంది బ్రహ్మయ్య !

వదిన మరుదులకు వరసాలు తప్పద్దు
వరస తప్పిన పంట పండాల బ్రహ్మయ్య !

తాళి కట్టిన వాడు తన భక్తు డనుకుని
తిరిగేటి కాలమ్ము వచ్చింది బ్రహ్మయ్య !

బాలుల్లు కందురు బాయిల్లో ఏతురు
బానలకు తయారు అయితారు బ్రహ్మయ్య !

# భజ గోవింద !

శివ గోవింద గోవింద
భజ గోవింద గోవింద !

తియ్యని మామిడిపండు, పండు
తినబోతె దొరుకదు తీపులు మెండు

పండుకు వృక్షము పరులెవ్వరు కాదు
పరమాత్ముండనే ఆకుపై యుండు

పండు యిరవై నాలు పర్వములై యుండు
విత్తులేని పండు విశ్వములో నుండు

సత్యము ఈ మాట నిత్యమయా
ఒరులకు యీ పండు ఒక దినుసుగా నుండు

నరులకు యీ పండు నమ్మకుండు
ధరలోన యీ పండు దాసులకై యుండు ॥

# పాండు రంగా !

పాలించరా ! పాండు రంగా ! దేవా
చాలించు కోపము స్వామి సుభాంగా !

కఠిన చిత్తము నీకు కారాదు దేవా !
కుటిలాత్ముడను నన్ను ఎటుల బ్రోచెదవో !

ఈ నర జన్మము ఎత్తినందుకు దేవా
ఇడుముల బడజాల ఇకనైన బ్రోవ ॥

దీన పోషక నీవే దీన రక్షక నీవే
దీనుల రక్షింప దేవుడవు నీవే ॥

భక్త వత్సలుడని ప్రబలిన ఓ దేవా !
భక్తులను రక్షింప భారము నీదే ॥

నలుగురిలో నన్ను నగవు సేయకు దేవా !
జలజ నయన నాదు జన్మము కడతేర్చవే ॥

పండరి పురమున ఇటికి రాతిపైన
కదలక నిలచిన కస్తూరి రంగా !

# ఝూట - బాట !

ప్రపంచ నడుతలు ఝూట, మన
పెద్దల వాక్యం బాట !

సదవు శాస్త్రములు ఝూట, బల్
సద్గతి ఎరుగుట బాట ॥ ప్రపంచ ॥

కొండలు తిరుగుట ఝూట, బల్
కోటల ఎరుగుట బాట

నమ్మిన వారికి బాట,
నమ్మని వారికి ఝూట ॥ ప్రపంచ ॥

ముగ్గురు మూర్తులు ఝూట,
మూల మెరుగుట బాట

అన్నిటి గొలుచుట ఝూట, తన
ఆత్మల ఎరుగుట బాట ॥ ప్రపంచ ॥

ఎగ్గుల చేయుట ఝూట, తన
ఏగ మెరుగుట బాట

ఈరయ్యా దాసుని మాట, వాని
వివర మెరుగని బాట ॥ ప్రపంచ ॥

# ఏమి సేతు రామయ్యా !

గుణము కుదురదు ఏమిసేతు శ్రీరామయ్యా !
గుణము కుదురదు ఏమిసేతు
గుణము కుదురని శునకము వలె
దుర్గుణముల తిరుగుచు కుదురుగ నిల్వదు ॥ శ్రీరామయ్యా !

పర ద్రవ్యమ్ముల పెట్టె నంటది
పర భామ నెడబాయ నంటది
పర భోజనముకు పైనం బంటది
పర నిందకు నే బంటు నంటది ॥ శ్రీరామయ్యా !

పొరు గింట్లకు నే పోతా నంటది
తిరిగి జగడములు తెస్తా నంటది
వరుస దప్పి కుడువగ వలె నంటది
నిరసన దేహం నిత్యం బంటది ॥ శ్రీరామయ్యా !

గురుతుగ స్వామిని మరువకు మంటే
కొయ్యబోకు నే కొర గానంటది
చంచల మని చల్లింప మంటది
కొంచెపు నరులను గొలిచే నంటది ॥ శ్రీరామయ్యా !

పరోపకారం చెయ్య నంటది
వంచల పడి ఆశించ నంటది
మించి పగలు సాధించ నంటది
అంచిత ఫల మాసించ నంటది ॥ శ్రీరామయ్యా !

అంచితముగ శ్రీ హరియను మంటే
మించి నన్ను బెదిరించక మంటది ॥ శ్రీరామయ్యా !

చెప్పుడు మాటలు చెవి గొని వింటది
తప్పుడు పలుకులు తగిన ట్లంటది
తప్పిదములు నే తప్ప నంటది
తప్పు నడవడిని నిల్చె నంటది
ముప్పుగ తిండికి మురిసె నంటది ॥ శ్రీరామయ్యా !

ఎప్పుడు హరికథ తప్పక వినుమని
చెప్పితె నేనది ఒప్ప నంటది
చేసెరుగని పని చేసే నంటది
అంటని పని కొరాటం బంటది
బూటకములు నా పుట్టిల్లంటది
మోటు తనము బహు మగతన మంటది
తాటకి తనముకు తగిన ట్టంటది ॥ శ్రీ రామయ్యా !

మరి ముడి వేసితె ఘన మగు నంటది
బాట తప్పి నరి బాట యంటది
వాటిగ హంసల నాటకు మంటది
మాట నా చెవుల నాట నంటది ॥ శ్రీరామయ్యా !

# సంసారము నే నెటుల చేయుదును !

సంసారము నే నెటుల చేయుదును
సన్యాసులలో కూడు సుమీ !
సరి వలములు మా కివ్వలేదు మా
తల్లితండ్రులదె తప్పు సుమీ !
మొద్దు మొగిని నా కెందుకు చేస్తివి
ఎద్దు సమాన మైతి సుమీ !
బుద్ధికి పెద్దబావ ముందల
బుద్ధిరాలై వుండు సుమీ !
అంచు లేనిది కడువ తీసుకుని
మంచి నీళ్ల కెటు బోదు సుమీ !
పచ్చి కుండల నీళ్లు నింపితే
విచ్చుక పదారు అయె సుమీ !
ఇల్లు మంచిదని ఈగలు దోమలు
నల్లుల బాధ లాయె సుమీ !
కల్ల కాదు మన పిల్లల తోడు
ఇల్లు యిచ్చుకుని నూడు సుమీ !
తొమ్మిది తొర్రల గుడిసె లోపల
సొమ్ములు నే నెటు దాదు సుమీ !
ఆరు మూడు తొమ్మిది ముచ్చితే
నమ్మిన వారికి సొమ్ము సుమీ !
అనుమాను పురము లోపల
హనుమద్దాసుని కవి సుమీ !

# చింత వలదు!

చింత వలదు శ్రీరాము లుండగను చింత వలదు
హరి నారాయణ కృష్ణ అని నోట బలికితె
విధిలో పాప కర్మము లన్నీ పారిపోవు మనసా!

తల్లి గర్భము నుండి తానేమి తేలేదు
తాను వెళ్లి పోయేటి నాడు వెంటేమి రాదు!

ధర్మామె ఉటాచల్ మే కర్మామె పాడు బొంద
ఇట్లా ధర్మామె కని పెట్టి బ్రతుకావె మనసా!

ఎందె రెందరో దొరలు ఏలేరె రాజ్యములు
ఇట్లా ఏలిన దొరలెల్ల ఏమైరి మనసా!

అంశయున్నన్నాళ్లు దొరలు దొరత మేలిరి
ఇట్లా అంశ వైె తొలగి పోతే దొరలు దొరతన మిడిసి!

బిక్ష మెత్తుదురు మనసా!
దాన మెత్తుదురు మనసా!

# తల్లిరో ! సీతమ్మా !

యాలనమ్మా ! యాలనమ్మా యాలనమ్మా ఓ సీతమ్మా !
నన్ను నమ్ము ఓ జానకీ ! నా యందు మాయ లేదమ్మా !
నాయందు మాయ లేదమ్మా ! నన్ను దోలె రాముడమ్మా !
పట్టవమ్మా ఆనవాలు తేవమ్మా శిరోమణి
పగవాణ్ణి కాను తల్లీ ! శ్రీరాముల బంటునమ్మా !

నా కొడుక వైతే మేలు అయె హనుమయ్యా !
నన్ను చెర కొనపోంగ నీ వేడ వుంటీ హనుమయ్యా !

వాలి సుగ్రీవులు ఓ యమ్మా ! వాళ్లు మనకు మామ గార్లు
వాళ్లు వేసిన వనము కాండవ వనము తల్లీ !
కాండవ వనము కాడ తోటకి కావలుంటి
నీ వచ్చే దనక తల్లీ ! జో డిద్ద రన్న దమ్ములు
అడేటి హంసాలమ్మ కూసేటి కోయిాల లమ్మ
అవి సిన్న పోయినా వమ్మ తల్లిరో ! సీతాదేవి !

పచ్చని ఆకుల వృక్షము కింద పవళించి యున్నావమ్మ !
అవి సిన్న పోయినాయమ్మ తల్లిరో సీతమ్మా !
పన్నెండు స్తంభాల లోన, పర్ణ శాలల లోన,
అవి సిన్న పోయి నాయమ్మ తల్లిరో సీతమ్మా !

## వెంకట రమణా!

సల్లని వాడవే రావయ్యా! ఎల్ల లోకమేలే స్వామీ!
కొల్లలుగ వరము లీవయ్య వెంకట రమణా!

వేసిన వనమాల నీకు పూసిన గంధము స్వామీ!
పెట్టిన తిరుమణి నీకయ్య వెంకట రమణా!

ఎక్కి సూడ ఎండి మేడ జూద మూడ గాజు మేడ
పండు కునే బంగారు మేడల్ల వెంకట రమణా!

ఎఱ్ఱం గానే పొద్దుపొడుపు ఏడు గడియ లెక్కుత రంగా!
ఢిల్లీకి ఎలసిన దేముడవో వెంకట రమణా!

తరము నాటి దేముడ వని వరము లడుగ మేము రాగ,
వరము తప్పని దేము డితడే వెంకట రమణా!

నమ్మిన వారికి నీవు యిమ్మై వున్నావా? స్వామీ!
వేయి నామాల దాసుడ వేమయ్య వెంకట రమణా!

నమ్మిన వారికి నీవు రొమ్ముమన గాలము స్వామీ!
కలికి కన్నుల సూడయ్య వెంకట రమణా!

కోనేట్లో స్నాన మాడె కొండల పొడూతాబోయి!
మండల ధారుడ వేమయ్య వెంకట రమణా!

దాసులకి ఆశపోయి దేశమంత తిరిగి నావా!
కాసు లిచ్చే ఇందరినీ రాసుకున్న దేముడమ్మా!

# చందమామ చందమామా !

చందమామ చందమామ చందమామ చందమామా !
ఈ సందు దెల్పే జ్ఞాను లెవరే చందమామా !

కాయ మనె పుట్ట లోన చందమామా !
పాము మాయముగ మెలుగుచుండె చందమామా !

పవన కుంభ కమల మందు చందమామా !
పాము పారి తిరుగు చుండు చందమామా !

జంట నాగ స్వరము లూది చందమామా !
పాము యుక్తి చేత పట్ట వలెను చందమామా !

భక్తి యనె కట్టు గట్టి చందమామా !
పామును యుక్తితో పట్ట వలెను చందమామా !

పామును బట్టె జోగు లెవరే చందమామా !
అతని పేరు సిద్ధ గురుడే చందమామా !

తొమ్మిది వాకిళ్ల మూసి చందమామా !
పామును నెమ్మదీని పట్టవలె చందమామా !

దేహ దేహ మంతా పాము చందమామా !
పాది దెలవా కుండ సుట్టు కొనె చందమామా !

పామును బట్టె జోగు లెవరే చందమామా !
అతని పేరు సిద్ధ గురుడే ! చందమామా !

## ఇక్కడ - అక్కడ !

కామ క్రోధ లోభ మోహము
కాల్చి వేయుదు రిక్కడ,

ఎవరు చేసిన వారి కర్మము
లనుభవించే దక్కడ !

తల్లి దండ్రులు అన్నతమ్ములు
అక్కచెల్లె ళ్లిక్కడ,

వెళ్లి పోయే టప్పు డెవ్వరు
రారు మనతో డక్కడ !

రంకు బొంకులు ఆడి దుష్టులు
రాలి పోవుదు రిక్కడ,

ఎవరు చేసిన వారి కర్మము
లనుభవించే దక్కడ !

## లోక మంతెవ రెంగిలి ? ఓ రమణా !

అరటి ఆకుల పళ్లె భోంచేద్దా మను కుంటే
వీగ ముట్టిన వెంగిలీ ఓ రమణా !
వెంగీ లెంగిలీ యని వేకాము చేసేవు
లోక మంతెవ రెంగిలీ, ఓ రమణా !

తల్లీ దిక్కడ పాలు తాగదామని బోతె
అన్నా తాగిన వెంగిలీ ఓ రమణా !
ఆవూ దిక్కడ పాలు తాగదామని బోతె
దూడా ముట్టిన వెంగిలీ ఓ రమణా !

రుక్షములో పళ్లైన భోంచేద్దామని బోతె
పక్షి ముట్టిన వెంగిలీ ఓ రమణా !
చలములో నీళ్లైన తాగదామని బోతె
కప్పా తాకిన వెంగిలీ ఓ రమణా !

# శివతాతె లింగ లింగాలు!

తాలింగా లింగాలు శివతాతె లింగ లింగాలు
లింగా బాటల రంగాలు ఎక్కేటి
బంగరు మైసమ్మ ఉండాలే!

కోటొక్క లింగాల కొలిపాక సోమన్న
కోరి కోరి నీకు పండాలురా!

పాలి మర్లు గానేటి పోతులింగా నీకు
పొంగు లొట్టి పోటు ఇత్తులురా!

శరణో యన్న యెన్న తమ్ముడు కొల్లూరు
గుట్టల్ల ఉంటున్న మల్లయ్యరో!

గట్టు గట్టుకు నీకు గండ దీపాలమ్మ
గేరెల్లి గంగమ్మ ఉండాలె!

తెల్లారు గొట్టంగ తెల్లార వచ్చింది
ఎల్లమ్మ నెప్పుడు మొక్కుదునా!

ముట్టుకు ముట్టుకు అంటారు మమ్ముల
ముట్టుకుంటె తప్పంటరయ్యా

ముట్టే దేందో ముట్టని దేందో
మూగి పన్నోక కొడక సెప్పవురా!

# దొరుకదు మోక్షం !

దొరుకదు మోక్షం దొరుకదురా !
గురు చరణము విడిచితె దొరుకదురా - దొరుకదు

వేదము లోపల సాధుల మనుచును
వాదము లాడెటి చవటల కెల్లను - దొరుకదు

బూడిద లుండెటి గుమ్మడి కాయలె
భస్మము మేనుకు బూసిన మూర్ఖుల కెల్లను - దొరుకదు

చెరుకు గడల వలె చేపట్టి చూర్ణం
కోరి ధరించెటి కోతుల కెల్లను - దొరుకదు

జలములో నుండెటి మీనము వలెను
స్నానము లాడెటి చవటల కిలలో - దొరుకదు

ఊడలు గల్గిన మఱ్ఱి మాను వలె
జడలు ధరించెడి మూర్ఖుల కెల్లను - దొరుకదు

కాళ్లు పైకి వేసి గబ్బిల మోలెను
కారండ పడవిలో కఠిన మొందినను - దొరుకదు

మేడి కాయ లోలె మెడలో మాలలు
వేసిన మూర్ఖుని కిలలో మోక్షం - దొరుకదు

## రాముల సంగీతమే

పాలు పరవాన్నం తిన్నవారి పొట్ట
అది అడవిలో పుట్ట !
రఘురామ రాముల సంగీతమె
అవి శాయల భరిణే ॥

కాశీ కైలాసం తిరగని కాళ్లు
అది మంచపు కోళ్లు
రఘురామ రాముల సంగీతమె
అవి శాయల భరిణే ॥

తల్లీ దండ్రుల మాట వినని కొడుకు
అది తల కింద తాను
రఘురామ రాముల సంగీమెత
అవి శాయల భరిణే ॥

అత్త మామ మాట వినని కోడలు
అది అడవిలో చెట్టు
రఘురామ రాముల సంగీతమె
అవి శాయల భరిణే ॥

దాన ధర్మం సెయ్యని సేతులు
అవి గంగలో రాళ్లు
రఘురామ రాముల సంగీతమె
అవి శాయల భరిణే ॥

# శివలోక మున్నది!

బంగారపు తీగె మీద కొంగ యున్నది
కొంగ ముక్కు లోన శివలోక మున్నది

సెట్టు సేమ లేని చోట కాకి యున్నది
కాకి కడుపు లోన జగలోక మున్నది

నీళ్లు లేని సెరువు లోన కప్ప యున్నది
కప్ప కడుపు లోన సముద్ర మున్నది

సింతమాను తొర్ర లోన సిలుక యున్నది
సిలుక ముక్కు లోన శివలోక మున్నది

సింత తోపు తోవ లోన కోతి యున్నది
కోతి కడుపు లోన పరంజ్యోతి యున్నది

దొడ్డవారి యింటి లోన పిల్లి యున్నది
పిల్లి కడుపు లోన పెద్ద ఎలుక యున్నది

## ఆనందమే రామ చిలుకా !

ఏదారి వచ్చితివో ఆదారినే పోవ
ఇక జన్మమే లేదు చిలుకా !

ఆదారి తెలియకే గోదారి లోన బడి
అల్లాడి పోవకే చిలుకా !

నీ కిష్టమగు నామ మేది యైనను గాని
నిత్య మను చుండవే చిలుకా !

అనగ ననగ నామ మన కుండి నను కూడ
అన్నయట్లే యుండు చిలుకా !

కాలంబు గడువగా గడువగా అది విశ్వ
గానమై పోవునే చిలుకా !

ఆ విశ్వ గానమే అంతరమ్మున దోచి
అగు బ్రహ్మ గానమే చిలుకా !

ఆ బ్రహ్మ గానమున కాది గానం బున్న
దంతరిక్షంబందు చిలుకా !

ఆగాన మీగాన మైక్యమై పోవుటే
ఆనందమే రామ చిలుకా !

# యతి రామానుజా!

అష్టాక్షరి చెతిలోన చతురాక్షరి పట్టె మంచం
తోయజాల పాన్పు మీదను యతి
రామానుజా ఏకబారులు పవ్వాళించేరు ॥

రంగధాముని కొండల మీన
బంగారంపు గుళ్ల లోపల యతి
రామానుజా భాష్యకారులు పవ్వాళించేరు ॥

తీగె బుట్టే తిరు కోవెలలో
తీగె బారే తిరు నగరిలో
కాయె గాసే కంచి లోపల యతి
రామానుజా పండు పండే పరమ పదవిలో ॥

పరమ పదవి పొయ్యేద మంచు
పయన మైన వారెవ్వరో
పరమ పదవి బాటల యందు యతి
రామానుజా చరమ కత్తితొ చెండి వేతురు ॥

# శివలింగ మున్నది !

చింత చెట్టు మాలు మీాద చిలుక వున్నది ఏరంగ
చిలుక పొట్టి లోనె బంగారు పలుకు లున్నావి

ఆకు లేని మాలు మీాద కాకి యున్నాదీ ఏరంగ
అకాకి పొట్ట లోనె కైలాస మున్నది

చెరుకు తోట బొగడ మీాద కోతి యున్నది ఏరంగ
అకోతి నెత్తి మీాద రాముల పాద మున్నది

రావి చెట్టు పుట్ట లోన పాము వున్నది ఏరంగ
అ పాము నెత్తి మీాద పరంజ్యోతి వున్నది

తలుపు తీసి చూడరమ్మ వెలిగే జ్యోతిని
తలుపు తీసి చూసి నాక కోప మేటికి ?

ఒద్దిమాను కుంట లోన కొంగ వున్నది ఏరంగ
కొంగ పొట్ట లోన కోటి లింగ మున్నది

ఏడు మూళ్ల బాయి లోనె చేప వున్నది ఏరంగ
చేప పొట్ట లోనె బంగరు కిలుకు లున్నాయి

చెర్లాయి కుంట నడుమ నెమలి యున్నాది ఏరంగ
అ నెమలి నెత్తి మీాద పరంజ్యోతి యున్నాది

తను తినడు, ధర్మము చెయ్యడు, ధనముం డెందుకు ఏరంగ
ప్రీతి లేని సుట్టు మొచ్చి తినే టందుకు.

# రామ చిలుకా !

కోరెంత పొద లోనె కోరె మామిడిపండు
కోకిలా పాలాయె చిలుకా !

చిలుక నిను పెంచిన కండ్ల చలువనె గాని
కలువరించవె రామచిలుకా !

గున గున పోయేటి గుజ్జెరి కాళ్లకు
గజ్జె లమరిస్తినే చిలుకా !

వంకంక నడిచేటి వంకర కాళ్లకు
అందె లమరిస్తినే చిలుకా !

ఇసుకలో ఇలు గట్టి దొంతన్న తలుపేసి
దాన్ని కాపాడుకో చిలుకా !

కట్టెలే చుట్టాలు నిప్పుకలు బాంధవులు
కాదు కన్న తండ్రి చిలుకా !

చిలుక నిను పెంచిన కండ్ల చలువనె గాని
కలువరించవె రామచిలుకా !

# రామ రామ రామ ఉయ్యాలో !

రామ రామ రామ ఉయ్యాలో
రామనే శ్రీరామ ఉయ్యాలో
వచ్చెనే ఓరామ ,,
మదిలో నిను దల్తు ,,

రామ రామ అనంది ,,
రాగ మెత్త రాదు ,,

హరి హరి ఓరామ ,,
హరి అనే ఓరామ ,,
హరి అన్న వారికి ,,
ఆపత్తులు లేవు ,,

శరణమ్మ ఓరంగల్లు ,,
శంభున్ని దల్తూము ,,

మా ఊరాల యెల్లూ ,,
ఏగిరము నిను దల్తు ,,
కోరి కట్టిన గుళ్ల ,,
కొామ రెల్లి గుళ్ల ,,

ముందుగ నిను దలుతు ,,
ముత్యాల పోసు ,,

అటెనె నిను దల్తు ఉయ్యాలో
అయిన వోలు మల్లు ఉయ్యాలో
బాటల్ల నిను దల్తు ,,
బటల భైరుడా ! ,,

ఏదమ్మ గుగ్గిలం ,,
ఎత్తి గొల్తు రమ్మ ,,

ఎత్తి గొల్తూ మమ్మ ,,
ఎర్ర గొల్ల వారం ,,

# హరి హరి ఓరామ ఉయ్యాలో !

హరి హరి ఓరామ ఉయ్యాలో ఉయ్యాలో
హరి అన్న వారికి ,, వర్నాలే లేవు ,,
శరణన్న వారికి ,, మరణాలె లేవు ,,
పొద్దు పొద్దున నేను ,, ఎవర్ని తలతు ,,
తలి దంద్రుల దలతు ,, దైవాల తలతు ,,
అరువై ఆరు కోట్ల ,, అయ్యల దలతు ,,
డబ్బై ఏడు కోట్ల ,, దేవతుల దలతు ,,
ముప్పై మూడు కోట్ల ,, మునుతుల నే దలతు ,,
అందర్ని తలసిన ,, గంగనే మరసిన ,,
గంగ నిను దలువ ,, గడియ కాలేదు ,,
పుట్టినవు గంగమ ,, బుగ్గాలేటిన ,,
పన్నెండు హస్తాల ,, భగీరద గంగ ,,
తొమ్మిది చేతుల ,, ధను కొండ ,,
అందర్ని తలసిన ,, గంగను మరసిన ,,
గంగ నీకు శరణు ,, గంగ నిన్ను దలవ ,,
పొద్దూలు లేవు ,, పొద్దూలు పోయినవి ,,
వడుకలూ కోసేటి ,, వయ్యారి గంగా ! ,,
కలువలూ కోసేటి ,, గయ్యాళి గంగా ! ,,

## ఓ రన్నా !

అందరాని ఫల మంద బోము మన
ఆశలు దీరవు రో రన్నా !
ముందు గాని గుర తెరుగని పనులు
ముందుకె మోసము రో రన్నా !

సచ్చేటందుకె పుట్టి యున్నము
సందులు తిరుగకు రో రన్నా !
ఎన్నాళ్లుండిన యముడు యిడువడు
ఎందుకు దడిసెవు రో రన్నా !

ఇల్లు మేడలు ధన ధాన్యములు
నావని మురియకు రో రన్నా !
యముడు వచ్చి నిను గుంజుక పోంగా
ఏమి రాదురా ఓ రన్నా !

అన్న దమ్ములు అక్క సెల్లెం్రడు
తన వారని నమ్మకు రో రన్నా !
ఎక్కనముగ నీ బొంద లోపల
మన్ను బోతురు సూడన్నా !

బొమ్మలాట ప్రపంచము యిదీ
భోగము చెందకు రో రన్నా !
పాయని ఈ సంసారము చూచి
నమ్మి తిరుగకుర ఓ రన్నా !

ఎర్ర తోలు యని మురియకురా !
ఇది తొమ్మిది తొర్రలు మది గనరా !
ఆరు మూడు తొమ్మిది మూసుకే
వట్టిది పెత్తా రో రన్నా !

ముక్తి దాసు మాట యిదీ
పట్టిదె పెట్టుకో రన్నా !
పెత్త చూపులను పరి మరి
మురియకు రో రన్నా !

# తోడెవ్వరే నీకు జీవా!

ఎన్నాండ్లు యుండినా ఏలనికి ఘటము యిమిడి నీకుండనే
జీవా!
తనయులు బాంధవులు ఉన్నప్పటికి యైన, తోడెవ్వరే నీకు
జీవా! ॥ ఎన్నాండ్లు ॥

గజి బిజి గాకుము కాలయెమునీ బాధ కడతేరె బాటెరుగు
జీవా!
నిజమైన శ్రీగురు మంత్రంబు నెరిగియు నీతితో జపియించు
జీవా! ॥ ఎన్నాండ్లు ॥

తల్లి దండ్రులు భార్య కొడుకు లున్నారని తలపోయకే మాయ
జీవా!
కాలుడూ కంఠమున పాశంబు లేయగా కడతేర్చ లేరైరి
జీవా! ॥ ఎన్నాండ్లు ॥

ధన మెంత గలిగిన దాసులా జూచియు దాసోహ మనుమంచు
జీవా!
దాన ధర్మము నీవు జేసినంతనె వేగ తోడయ్యి నీకుండు
జీవా! ॥ ఎన్నాండ్లు ॥

మూడారు బట్టియు మూతవేసుక నీవు మూలంబు నెరుగవే
జీవా!
మిడుత జ్యోతిని గాంచి మ్రింగబోయి మడిసె మర్మంబు గానవే
జీవా! ॥ ఎన్నాండ్లు ॥

# గురుడా !

ఆ కొమ్మ మీద ఈ కొమ్మ మీద
కొంగై యున్నది గురుడ ! కొంగై యున్నది
కొంగ మెడల కోటి ఏల లింగా లున్నవి

ఆ గుట్ట నడుమ, ఈ గుట్ట నడుమ
నక్కై యున్నది గురుడ ! నక్కై యున్నది
నక్క పొట్టల పగటి పిల్ల సుక్కై యున్నది

పాకరు పట్టిన బండ మీద
నడువ రాదురో సామి ! నడువ రాదురా
అడ్డ మొచ్చిన పిడ్కనుగ్గును దన్న రాదురా

ఇంటెన్క నేరేడు జెట్టు
పెంచ రాదురో సామి ! పెంచ రాదురా
ఇంటి ముందుల సేతురు బాయి దొవ్వ రాదురా

ఉల్లె పిల్ల నూల్లె మనుము
నియ్య రాదురో సామి ! యియ్య రాదురా
అల్లు నొన్కి అప్పిచ్చి అడుగ రాదురా
అన లియ్య రాదురా !

# ఇద్దరొక్క చోట!

యిమాను కాపు బెమాను కాపు ఇద్దా రొక్కచోటా
అమాస పున్నము లేని చోటున కాపు జేసిరంటా ॥యిమా॥

చెల్లని నరాలు సేత పట్టుకొని అంగాడెల్లిరంటా ॥అంగా॥

ఎవరు మెచ్చని దున్నపోతును బ్యారమేసిరంటా ॥యిమా॥

పోతు మెడన ఒకకాడి గట్టుక పొలము దున్నిరంటా ॥పొలం॥

జాతి లేని వితనాలు జల్లిరి జాడ దెలియకుంటా ॥యిమా॥

మొండి చేతుల వారిని బిలచిరి మొలక నాటుమంటా ॥మొలకా॥

కండ్లూ లేని వారిని బిలచిరి కలుపు దీయ మంటా ॥యిమా॥

పొలము మధ్యన మంచె వేసిరి కాపు లిద్దరంటా ॥కాపు॥

మంచెమీదనే కాపు కొడుకును కాపుంచిరంటా ॥యిమా॥

యిడివడి నుడివడి దొంగ లారుగురు పొలము కొచ్చిరంటా

దొంగల జూసి కాపు కొడుకులే పారిపోయిరంటా ॥యిమా॥

కోసిన ధాన్యము మూట గట్టుకొని దారి పట్టిరంటా ॥దొంగలు॥

పాప పుణ్యములు లెక్కవెట్టుకొని పంచుకెళ్ళి రంటా ॥యిమా॥

# విష్ణు, ఈశ్వర, బ్రహ్మ!

విష్ణు, ఈశ్వర, బ్రహ్మ ముగ్గురు అన్నదమ్ములంట,
ఈ భూదేవికీ ఆకాశవాణికీ వారె కర్తలంట! ........

వారి మహిమతో చేసిరీ ఒక మట్టి బొమ్మనంట,
ఈ తొమ్మిది కిటికీల పర్వాజాల మాటలాడుకుంట -విష్ణు-

వస్తా పదరా పోతా పదరా ధర్మము తన వెంట,
సాంబశివుడు నిను పిలువ నంపెను జల్దిగ రమ్మంట -విష్ణు-

చేతిలో బెల్లం ఉన్నంత సేపే కాకి బలగ మంట,
చేతిలో బెల్లం సరిపోయినాక ఎవరు రారు వెంట -విష్ణు-

ఇంటి ముంగిటా పిల్ల మేకలు ఇల్లు బలగమంట,
ఏడ్చేవారు మరి అర్చేవారు ఎవరు రారు వెంట -విష్ణు-

తొలినాడు యములోళ్ళ పైన తను గుంజుకు రమ్మంటా,
యము లోళ్లంతా చుట్టు నిలిచినరు తాళ్లు తెమ్మంటా -విష్ణు-

చిన్న పెద్దలూ కూర్చున్నారు చింతలు పడుకుంటా,
నీళ్ల పోసి కూర్చుండ బెట్టినరు మాయ బొమ్మనంటా -విష్ణు-

పూవులు దండలు వేసినరయ్యా మాయ బొమ్మ కంటా,
ఎత్తండి ఎత్తండి ఎత్తండోయా మట్టి బొమ్మ నంటా -విష్ణు-

దింపుడు కల్యము కాడ దింపినారు మాయ బొమ్మ నంట,
సొమ్ము సమస్తము తీసు కొన్నారా పోదారు వారందరా -విష్ణు-

గురువు పోస్తాడు శంఖు తీర్థమూ ముద్దు పేరుమీద నంటా,
మంట్లో మన్ను గలిపినారు ఈ మాయ బొమ్మ నంటా -విష్ణు-

ధన ధాన్యంబులు ఎవరి పదార్థము ? ధర్మము తన వెంట,
చేసిన పుణ్యము పాపకర్మములే వచ్చును తన వెంట -విష్ణు-

# ఆశ యెందుకంటా !

వస్తా వట్టిదె పోతా వట్టిదె ఆశ యెందుకంటా !
చేసిన ధర్మము చెడని పదార్థము చేరునె మీ వెంటా !

చేతుల అమృతము వున్నంత వరకే అన్నదమ్ములంటా !
అఘాతంబై పోయే నాడూ యెవరు రారు వెంటా !

పంచ భూతములు తోలుబొమ్మతో ప్రపంచ మాయెనంటా !
అంతము వరకూ కించి దాశతో పెంచెను జగమంటా !

మట్టికుండ యిది నమ్మరాదు, దీని మర్మ మెరుగు మంటా !
జంట నాగ స్వరములలో జిక్కియు జరుపు చుందు రంటా !

కఫము కంఠమున కడ్డంబయ్యి కల్వరిస్తీ నంటా !
ఇపుడు యేమి చెప్పెదవా టంచు యేడ్చు చుందు రంటా !

అత్తలు, మామలు, ఆత్మ బంధువులు అంద రొస్తురంటా !
యెత్తు యెత్తు దీన్ని వుంచరాదు అని యేడ్చు చుందు రంటా !

ముందు వెనక గానకున్నారు మూర్ఖులై భువి,
ముందు గతియూ నెరుగ కున్నారూ !

కందువలతో పిన్న పెద్దల కన్ను గానక గర్వములచే
మందె మేళము లాడువారే మట్టి గలిసి పోదు రకటా

కీడు సైనను కూడ దందురూ వనగూడి నప్పుడు,
యేడ జూచిన వాడు కొందురూ

భూతలమున నిట్టి వింతలు
పుట్టి మణిగిన పిమ్మటానూ

నీతి కృతముగ ధర్మమప్పుడూ
నిజము నిలకడ మీద నిలుచును

చెప్పలే దనక పొయ్యేరూ నరులార గురునీ
చేతి మ్రొక్కితే బ్రతుక నేర్చేరూ !

# ఓరోరి జీవా !

మూడు మూళ్ల బాయిలోన ఆరు కండ్ల చేప పుట్టె,
మూల మెరిగి గాలమెయ్యరా !
ఓరోరి జీవ ! దీని భావము నీకె తెల్పురా !

ముక్కు మొకము లేని పక్షి ముప్పై రెండు గుడ్లు పెట్టె,
అరువై నాల్గు పిల్లల సేసెరా !
ఓరోరి జీవ ! దీని భావము నీకె తెల్పురా !

అకాశమున పోయె పక్షి పిల్లల్ల ఏడ దాసినాదో !
గోలుకొండ గొడుగు మీదరా !
ఓరోరి జీవ ! దీని భావము నీకె తెల్పురా !

తూర్పున నిమ్మ మొలిసె పడమటాన తుమ్మ మొలిసె,
తుమ్మా, నిమ్మా ఏక మాయెరా !
ఓరోరి జీవ ! దీని భావము నీకె తెల్పురా !

మబ్బులేని వానకురిసె కాలువలు పార వట్టె,
కట్ట లేని సెర్వు నిండెరా !
ఓరోరి జీవ ! దీని భావము నీకె తెల్పురా !

కుంట యెనుక సేను అలికి గంట్లు కోసి కుప్ప పెట్టె,
కుప్ప కాలి ఆ పూతాయెరా !
ఓరోరి జీవ ! దీని భావము నీకె తెల్పురా !

# మాయది మాయది!

మాయది మాయది మాయది మాయది
మాయది సంసారం బన్నా!

హేయ సుఖంబులె యెంచుచు జూచిన
ఎంతని జెప్పుదు మాయన్నా!

మేటి మిద్దెలు మేడలు సొమ్ములు
మేలు చేయవుర విను మన్నా!

బోటుల వలపులు మాటలు తీపులు
నేటితో విడువురా మాయన్నా!

కోపికి పడగెత్తిన కొదవ తీరదు
కోరిక విడిచియు వినుమన్నా!

మాటి మాటికి మనసులో రాముని
మరువక దలచర మాయన్నా!

# దండాము రఘురామ !

దండాము రఘురామ ! దండాము రఘురామ !
దండాము రామ చ్చరణా రామా !
రామా ! వల్లింత బొచ్చోడు వంకాయ ముక్కోడు
ఆ రోజు బయలుదేరా రామా !
రామా ! శుక్కురోరం నాడు నక్కన్ని రోజున
శ్రకూడు బయలు దేరెనే రామా !
రామా ! అదివారం నాడు అమాస్య రోజున
హనుమంత బయలుదేరెనే రామా !
రామా ! మంగవే దూలాలు మంగవే వాసాలు
మంగమ్మ నగరులోనా రామా !
రామా ! కానిగవే దూలాలు కానిగవే వాసాలు
కనకమ్మ నగరులోనా రామా !
రామా ! వెండివే వాసాలు వెండివే దూలాలు
వెంకటేశ్వ నగరులోనా రామా !
రామా ! ఏటి వారా పొయ్యో ఓవెర్రికుక్కా !
సీత జాడలు కానలేదా రామా !
రామా ! దండాము రఘురామ ! దండాము రఘురామ !
దండాము రామ చ్చరణా రామా !

# సామాన్య మటోయి?

సామాన్య మటోయి సద్గురుని పూజ చేయుట,
నిజ గురుని సేవ చేయుట సామాన్య మటోయి?

పట్ట పగలె పచ్చి కర్రి కొట్టాలె
సిర్ర సీకట్లో ఎండ పెట్టాలె
రాత్రి పగలు నిద్ర లేక
రమ్యమైన వంట చెయ్యాలె - సామాన్య మటోయి?

ఐదు ఇంటిలో పిక్ష పెట్టాలి
ఆరో బాండ్వలో వంట చెయ్యాలె
పది మందికీ పంచి పెట్టాలె
మంచి రుచిగ వంట చెయ్యాలి - సామాన్య మటోయి?

వేరు లేని మల్లాకు తేవాలి
భూమి లేని స్థల మందు పరివాలె
నచ్చిన వారిని పంక బెట్టాలె
మనున్న వారికి మన్ను బొయ్యాలె - సామాన్య మటోయి?

తల్లి లేని పిల్లల పెంచాలె
తండ్రి లేనోని కిచ్చి తీరాలె
కులము గోత్రము లేని వారొస్తె
కోరి పుస్తెలు గట్టు చూడాలె - సామాన్య మటోయి?

అయిదు గుర్రాల బిగ్గి కట్టాలె
ఆరో కళ్లెము ఒత్తి పట్టాలె
తొమ్మిదో గుర్రం పైన కూసుండాలె
పదో గుర్రాన్ని సాగ దోలాలె - సామాన్య మటోయి?

# రామ చిలుకా !

సిలుక నిన్ను పెంచిన కనుల భ్రమలే కాని
కవ్వించకే రామసిలుకా !

తత్వాల కొరకై అర్ధమై యుండగాను
వ్యర్థ మైతివె రామసిలుకా !

నిన్ను పెంచిన వారు నీళ్లు మేతా పెట్టి
తలుపేసి వుంచిరే సిలుకా !

తలుపు తియ్యబోతె పిల్లి పొంచు నుండి
దాగి వుంటివె రామసిలుకా !

నీవు నీ తలి దండ్రు లెంద రెందరొ కాని
ముందు గతి గానవే సిలుకా !

కాళ్లు వేళ్లు గోళ్లు కను రెప్ప మొదలైన
క్రమ మెవరు దిద్దేరు సిలుకా !

ఆరు రేకుల పైన హంస మేడ మీద
ఆడు చుంటివి రామ సిలుకా !

ఆడిన ఆటలు పాట పొగడ నేల
కలికి బొంకులు రామసిలుకా !

సింతకు సింతైన సింతలని కలతిరిగి
సివరాగి సింత మీపిండవే సిలుకా !

మెట్టుకు మెట్టైన మెట్లన్ని కలతిరిగి
గురు మెట్టు వేరుండె సిలుకా !

ముట్ట పట్టరాని బట్ట బయలు లోనె
తేనె పండున్నదే సిలుకా !

పట్ట బోతె పట్టరాదు పణతులకు మోహంబు
పలుకు చుంటివె రామసిలుకా !

# ఓ మనసా !

ఎంచి చూడవే ఓ మనసా! గా
లించి చూడవే ఓ మనసా! నీ

వొద్దన వున్నది వదలని మోక్షము
వంగి తిరుగవే ఓ మనసా!

పంచ భూతములు ఓ మనసా! ఇది
పరమ గురుడే ఓ మనసా!

పంచిమి లోపల పరమ గురుడు
పొర తిరుగునే ఓ మనసా!

యాది చెప్పవే ఓ మనసా! ఇది
అనంత గురుడే ఓ మనసా!

అయిదై దక్షరా లమరు బెట్టుకు
అంది చేరవే ఓ మనసా!

నీల్ల మీద బుగ్గో మనసా! ఇది
నిలుకడ లేనిది ఓ మనసా!

నిలుకడ లేనిది ఆత్మ గురునికి
నిత్య ప్రయాణమె ఓ మనసా!

# నిద్ర మేలుకో !

దీనుల రక్షింప దీక్ష వహించిన దేవదేవ నిద్ర మేలుకో !
పూనికతో నిను పూజించు వారల పోషింపవలె, వేగ మేలుకో !

ఘోర మయిన సంసార బాధల కడతేరలేరు జనులు మేలుకో!
దారి జూపి వారి దరి జేర్పకున్న నెవ్వారు దిక్కు ? మేలుకో !

ఎంతో వేడుకొన్న నుంతైన కృపజూడ నింత పరాకేల ? మేలుకో!
చింతలు దీర నీ చెంతను చేరినాము మేలుకో !

నీటుగ వీణలు మీటుచు బోటులు పాటలు పాడేరు మేలుకో !
మేటి దొరవని మేలు కొల్పుదు రీపాటి నిద్ర చాలు మేలుకో !

# ఆనందో బ్రహ్మానందం!

అంతా చిన్మయ మఖండ మద్వయ మానందో బ్రహ్మానందం!
వింతగ ననుభవ మంతయు తెలిసిన అంత రాత్మకు వింత
సేయవే ॥

స్థూల సూక్ష్మములు తానై సుకరంబై సుసేవ్యంబై
ఫాల భాగమున బహు గోప్యంబై పావనమై ప్రత్యక్షకరంబై
మూల బ్రహ్మమై ముక్తిప్రదంబై మూటి మూటి
మూడావల తానై
కార్య కరణమై కాలాతీతమై కళలు మించి దిగ్గళలు
వెలుంగుచు ॥

పంచ బ్రహ్మమై పంచాక్షరమై ప్రణవంబులు తానై
పంచ పంచ యిచువైదులు తానై పంచ కావ్యములు తానై
అంగ శూన్యములు అంచితముగా
అభిమానము తానై అమరు చుండగను ॥

రక్త శ్వేత నిరాకరంబై సమన్వయుంబై ధూమాకృతియై
ముక్తి కమలమున మూర్తిత్రయముగ ముదమున జూచెడి
శక్తి సహితమై ॥

శివమై పరమై శాంతంబై సద్భావంబై తాను
వ్యక్తంబై వేదాంత సారమై వెలుగు లోపల వెలుగుచున్నది ॥
ఏటికి వూరక భ్రమయు చుందురు ఎరుగరు తనలో నుండగను
నాటక ధారుడు నారాయణుడై కోటి సూర్యుల కాంతులు
వెలుగుచు ॥

# గోవిందా ! అనండి !

గోవిందా నండమ్మయ్యా నన్ను గోవిందా నండి !
గోవిందా నండక్కయ్యా నన్ను గోవిందా నండి !

నక్కలు కలుపులు తీయంగ
కుక్కలు పరిమడి చల్లంగ ॥

అంతలోన ఒంటెలు పిల్ల కుక్కల కంబళి హొయ్యంగ
కప్ప నాథుడు కొప్పెరేసుక కట్టెలు మన్ను మోయంగ

నాగ నాథుడు నడుము గట్టుకుని
నాకీ నగమని అడుగంగ ॥

ఎంటువ నాథుడు గుంటిక కట్టుక
ఏటి గడ్డ సేను పాయంగ

తాబేల్ నాథుడు తల కొంగట్టుకొని
తారి తారి చెట్టు కొట్టంగ ॥

ఏటి గడ్డన ఎలుక నాథుడు
వేద పుస్తకము చదవంగ

పిల్లి నాథుడు పీఠ మేసుకుని
తప్పిన మరుగులు చెప్పంగ ॥

గుమ్మం కింద రెండు పంది కొక్కులు
కడుపు నొస్తాదనంగ

మంచం కింద బావిరి గాడు
మంత రిస్తాను రమ్మనగా ॥

# జ్ఞాన మెరుగు !

జ్ఞాన మెరుగు సుజ్ఞానుల మరుగు
అజ్ఞాను లేమెరుగు సుజ్ఞానుల మరుగు ॥ జ్ఞాన.....

నాగ స్వరం పాట నాగన్న కెరుక
చెత్తలో పండేటి వెడుగు కేమెరుక ॥ జ్ఞాన.....

నానా రుచులన్ని నాలుక కెరుక
వంటలో తిరిగేటి గంటెకే మెరుక ॥ జ్ఞాన.....

దండు లాగ మంత అశ్వాని కెరుక
గరుక పోసులు తినే గాడిదకే మెరుక ॥ జ్ఞాన.....

ఊరు సుద్దులన్ని నక్కల కెరుక
బూడిద గుంటలో పండె కుక్కకే మెరుక ॥ జ్ఞాన.....

# శివ కేశవులకు భేదమా ?

శివ కేశవులకు భేదమా? సు
జ్ఞాన వంతులకు వాదమా ?

ప్రేమ బూడిద రాసే లింగడు పట్టు నామా లెట్టే రంగడు
ప్రేమ బూడిద లింగ పట్టు నామా లింగ వా
రిద్దరొక్కటేను వాదము జనులారా! ॥

పులి చర్మం కట్టె లింగడు పట్టు వస్త్రాల కట్టె రంగడు
పులి చర్మము లింగ పట్టు వస్త్రాల రంగ వా
రిద్దరొక్కటేను వాదము జనులారా! ॥

ఎద్దు నెక్కిన వాడు లింగడు గ్రద్ద నెక్కిన వాడు రంగడు
ఎద్దు నెక్కిన లింగ గ్రద్ద నెక్కిన రంగ వా
రిద్దరొక్కటేను వాదము జనులారా! ॥

పాము పాగ చుట్టె లింగడు పాముపై పవళించె రంగడు
పాము పాగ లింగ పవ్వళించిన రంగ వా
రిద్దరొక్కటేను వాదము జనులారా! ॥

కైలాస గిరిపైన లింగడు వైకుంఠ పురి యందు రంగడు
కైలాస గిరి లింగ వైకుంఠ పురి రంగ వా
రిద్దరొక్కటేను వాదము జనులారా! ॥

# తానెవ్వరో !

తా నెవ్వరో తనవా రెవ్వరో మాయ
తనువుకి జీవికి తగులాయె మనసా!

ప్రమిద లోన వెలయు నమురు బోసి
పెట్టి రా జ్యోతి ప్రేమ తోటి
వెలిగి వెలిగే నంక మరిగి పోయేటప్పుడు
ప్రమిదతో ఒక మాట జెప్పి పోయినదా ?
- తానెవ్వరో -

గాలి కంప దెచ్చి కాకి గూడు బెట్టె
గూటి లోపల రెండు గుడ్లు బెట్టె
గుడ్లు పగిలి పాయె పిల్ల లెగసి పాయె
గూటితో ఒక మాట చెప్పి పోయినదా? - తానెవ్వరో -

గుట్ట చుట్టూ తిరిగె నట్టాడి ఆ యీగ
పెట్టేను ఒక తెట్టె ప్రేమ తోటి
తేనె తాగి పాయె ఈగ లెగసి పాయె
తెట్టెతో ఒక మాట చెప్పి పోయినదా ?- తానెవ్వరో -

చిత్త స్వాతి వాన ఏకమై కురియగ
చిప్పాల బడ్డది ఒక చినుకు
చిప్ప పగలి పాయె ముత్య మెగసి పాయె
చిప్పతో ఒక మాట చెప్పి పోయినదా ?- తానెవ్వరో -

# జీవితం ఒక గారడి!

ఊరి కిదే దారికదా! ఊరు రాయుడు తెలిపెను సరే కదా!
తెలిపం దింతే కదా!

దారికి ఎదురై మూడు పికెటులు
దాటుచు మిక్కిలి మొరిగె కదా! ఊరి కిదే....

ఎక్కువైన ఏకాక్షరి కుక్కల
లాక్కెళ్లి మద మణచె కదా! ,,

ఊరుకు దిగువను జోడు లెత్తులు
ఊదుచు నూదుచు నుండె కదా! ,,

ఊది వూది తన వూరు వదలి
ఉన్న స్థలమున కేగు చుండె కదా! ,,

తొమ్మిది వీధుల వూరు కదా దీని
త్రోవ కొంద రెరుగరు కదా! ,,

పొందుగ గురు కృప నొందిన వారికి
ఊరు భ్రాంతి మరి లేదు కదా! ,,

ఊరికి వెలుపల ఆరు సింహములు
జోడు కలిసి జత కూడె కదా! ,,

ఊర నున్న వస్తాదు లైదుగురు
పట్టి పంపకము జేసిరి కదా! ,,

ఊరుకు మధ్యనున్న శంకరుడు
గారడి చేయుచు నుండె కదా !                    ఊరి కిదే.....

సారమైన గురు కారణ మైతే
గారడి తన కవలీల కదా !                    ,,

గురు కృప నేటికి దొరకె కదా !
దుర్గుణములు భస్మం బాయె కదా !                    ,,

ధరణిలో ఎడ్ల రామదాసుకు
దైవ సాహాయ్య మొకటాయె కదా !                    ,,

# శివశంకరా !

శంకరా ! మమ్మేల రావయ్యా ! శివ శంకరా !
సంకటములు బాప వేమయ్యా శివ శంకరా !

శివరాత్రి జాగరాలు చేసేటి వారి కల్ల
చిత్తాలు యెడ బాపుమా ! శివ శంకరా !

నాగభూషణ రావా ! నందివాహన దేవా !
దాసులను బ్రోవ వేమయా ! శివ శంకరా !

పాతాళ గంగలో నే తాన మాడంగ
పాప పుణ్యాలు బాపుమా ! శివ శంకరా !

గుడి చుట్టు దీపాలు గుడిలో లింగం దేవా !
గురు తన్న గాన వయ్యా శివ శంకరా !

పార్వతీ వల్లభ ! పాహి పాహి పరంధామ !
నీలకంఠ ! నన్ను బ్రోవుమా ! శివ శంకరా !

గౌరీవల్లభ రావా ? గరుడ వాహన రావా ?
ఈశ్వరా ! నిన్ను నమ్మితి శివ శంకరా !

# శ్రీ తిరుపతి వెంకటేశ్వరుల పుట్టుక

పడమటా యొక్క అ దేశ మున్నదీ- ఆ దేశమండీ !
చిన్నయేరు పెద్దేరు కలదు - పాలేరు కలదు
పారియేటి మరి సరసు నున్నది - భద్రాచల మేమో !
భద్రాచలమే ఏలుతున్నాడే - శేషాచలమేమో !
శేషాచలము భార్య యున్నదే - తల్లి పేరూరీ
పేరు కంటి మరి పెద్దవోడు - పెద ఓబులయ్యే
అతని కాడికే సిన్నవోడే - కదిరి దేవుడూ
తాను కంటె మరి సిన్నవోడు - పెంచలి నరసింహా
అతని కాడికే సిన్నవోడు - వరదరాజులు
తాను కంటె మరి సిన్నవోడు - మద్దిలేటన్న
అతని కాడికి సిన్నవోడు - గోవిందరాజు
తాని కాడికి సిన్నవోడు - శ్రీ యెంకటేశు
నల్ల నల్లగా పుట్టీనాడే - నామాలా వాసూ
కందినం ముంత వర్నంతోనే - కడ బుట్టీనాడూ
పుట్టినాడు మరి పుట్టినాడురా - పరమాత్ముడు కదరా
లోకాలన్నీ కాసేవాడు - కారున్య కరతా
మోనగాడు బల్ మోనగాడురా - మొగడాల్ల దొంగా
ఒక్కనాటి రోజు యందున - పరమాత్మ డేమో
తల్లి యొద్దకీ చేర వచ్చెనే - కలిమాయకాడు
దండమమ్మ పదివేల దండము - నను కన్నతల్లి
నువ్వింటావా నామాట వింటావా - నను కన్నతల్లి
ఈ మొరిటి గడ్డను వుండటానికీ - నా తరమూ కాదూ

అరుగురి మా అన్నగార్లకీ - కోగిరులేరుదిరే
తూరుప్పు రాజ్యం పోతానమ్మా - నను గన్నతల్లీ
తానంత మాటకీ ఏమని పలికె - తల్లి పేరూరి
ఆ తూరుప్పు రాజ్యం పోవద్దయ్యా - శ్రీ యెంకటేశా
ఆ తూరుప్పు రాజ్యం ఏలే వారే - శ్రీ యెంకటేశా
తూరుప్పు రాజ్యం ఏలేవారే - బల్ సెడ్డా వారూ
సూర్న పోతు మంత్రాల చేత నే - సూర్నం సేత్తారూ
కట్టి పోతు మంత్రాల చేతనే - కట్టి ఏత్తారూ
ఏటు ఒక్క బండారు కింద - నిన్నెత్తు రోకొటకా
అంత మాటకీ ఏమని పలికే - పరమాత్మ డమ్మా
నువ్వు ఆడి ఆడి యెంతా మంచి - మాటలాడితివీ
నేనెవరైంది యెరుగా వమ్మా - నను కన్నాతల్లి
నేను ఒడ్డి కాసులా వాడైంది - వాడబ్బ కెరుక
నేను కూర్చుంటేనూ ఒడ్డి తీసెనూ - నను కన్నతల్లి
నేను నిల్చుంటేనూ ఒడ్డి తీసెనూ - నను కన్నతల్లీ
మవ్వు సెప్పినా పోయేను - సెప్పకున్నా పోయెనూ
వస్తాడమ్మా మహన్నభావా - వాడు తప్పకుండా
ఒకటి రెండు మూడామడంచూ - చేరొచ్చినాడూ
దిగువ తిరుపతి సేరొచ్చినాడే - శ్రీ యెంకటేశా
ములు గుంట గంగమ్మ దేవరం - కనులార సూసినాడు
యేడు ఏండ్లు పిల్లవాడు - శ్రీ యెంకటేశా
నా దేవల మందు నిలిపినాడు - శ్రీ యెంకటేశా
సూసి నాదీ మరి సూసినాది - మురిగుంటగంగో
నా స్వామి అక్కడ మూరడ పాదం - అక్కడ పెట్టంగా

తలవొత్లే దడ పుట్టిండిరా - మురుగుంట గంగో
మనకు మించినా దేవూ డెవరో - ఈ చోటు లోనే
తన తమ్ముడీ పోతులూరిని - కేకేసి పిలిసే
ఓరయ్యా రారా ఓరబ్బా రారా - పోతూలూరయ్యా
ఈ ఏడు ఏళ్ల పిల్లవాడు - ఎదు రొచ్చినాడు
నరుడు రాడు నారాయణుడు - రాడు మన సోటుకు
భయము లేకనే ఈ చోటునా కై - వోడొచ్చినాడూ
అప్పుడు కేకేసి పైకి లేపనే - పోతూలూరయ్యా
తను సూసినాడు మరి సూసినాడు - పోతులూరయ్యా
ఎండి తిరువనీ బంగారు తిరువనీ - దగదగా మెరియగా
తన ఏడు గడియలా మూర్ఛ చెందెనే- పోతూలూరయ్యా !

# బసవా !

ఆత్మ తెలియ దాయె ఆత్మ తెలియ దాయె !
ఆత్మలో పరమాత్మ యున్నాడు బసవా !

చెరువు కట్టా కొమ్మమీద కొంగలున్నవి,
కొంగ శిరసున కోటి లింగాలున్నవి బసవా !

మర్రి వృక్షము మీద పాము వున్నది,
పాము శిరసున శివుని పాద మున్నది బసవా !

చింత చెట్టు మీద చిలుక యున్నది,
చిలుక ముక్కున కొన్ని పలుకు లున్నవి బసవా !

ఆకు లేని వృక్షమందు కాకి యున్నది.
కాకి కంటిలో సర్వలోక మున్నది బసవా !

కుంట కట్ట కింద కోడె యున్నది,
కోడె కొమ్మున దాని జాడ యున్నది బసవా !

బంగారు స్తంభాన కోతి యున్నది,
కోతి శిరసున పరంజ్యోతి యున్నది బసవా !

# ఏమి సేతన్నా !

కుక్క బోతుం దేమి సేతన్నా నా సేత కాదు
ఎక్కడికి దాని యెంటా బోదన్నా ! నాతరము కాదు.

కుక్క బోతుందేమి సేతు
చక్కని గురు పాద మిడిసి
అక్కడిక్కడ తిరిగి మాయ
చిక్కులో బడి చచ్చె టందుకు ॥

పట్టు బోతె ఉరుకు తుందన్నా ! దాన్నెంట తగిలి
కట్టి యేస్తె నిలువ దేమన్నా !

గట్టిగను ఊరంత వెతికి
పట్టి తెచ్చి యింటి లోన
కట్టి యేతా మంటె బెదరి
తటుక మంటా తలుపు తీసుక ॥

తప్పుత్రోవలు మాన దేమన్నా ! తగ నానపు రెంత
చెప్పిన విన దేమి సేతన్నా !

నిప్పు త్రొక్కిన కోతి వలె ఓసి
నిముష మైనా నిలుప వన్నా !
తిక్క మనక తిరిగి మొరిగి
చెప్పు దెబ్బలు తింట వన్నా ! ॥

పొరుగు ఇండ్లకు పోకు మంటే పోత నంటది ఏమి సేతు ?
తిరిగి జగడము తెస్త నంటది, కుప్ప దెబ్బలు తింట నంటది !

అంకితము గురు తెరుగ రేమన్నా !
దీని చదవి పారం సంఘ ముందున నిలుపి రేమన్నా !
వంగ అంజన దాన గురుడు అది
పొంగ వెరగి దొరక పట్టిన దొంగ మనుసా ॥

# ఏమి లేదన్నా !

ఎవర మన్నా జేత పన్నా ఎన్నాళ్లు బ్రతికిన ఏమి లేదన్నా !

మొట్ట మొదట చెట్టు గొట్టి, మోహా మనియేటి కంపంత
దూరకు బెట్టి
అలుదుగురు రైకిల్ల బెట్టి లుండ్ల ఏరెస తుక్కు కగ్గంటు బెట్టి

తొంభైయా రెకరాల సేను తొమ్మిది కాన్నాల, దీన్ని నీవుగాను
కన్న గురువుల తోను విను నీలోన దుర్గుణము లన్ని మాను !

ముగ్గురి పొత్తులో సేను మన్నూటర్వై అరుకలు గట్టి దున్ను
కుందాము
ముందు పట్వారి నడుగుదాము చేను కవులు తట్టుంటే మరి
కష్ట పడదాము

ఏడు జానల గండి పెట్టి ఎడమ కుడికి నడచేటి ఎడ్ల గట్టి
ఎక్కి గుంటుకు తాను గొట్టి ఎక్కిరుమ్మెన ఎడమ చేతులో బట్టి

పదహారు ఎడ్లను బట్టి ఎనిమిదేసి దవుర లెలమితో గొట్టి
ఎక్కి గుందురు ఊడగొట్టి ఏకమైన గురుని పాదమును బట్టి

పోత కర్త్వైమంది రండి నల్గు రెక్కువుంటె మీనలేరుకోండి
నన్ను కైకిల్లడగ కుండి మీ పేరు చెప్పి పెద్దన్న నడగండి

మురికి తుమ్మె కూడగట్టి ముప్పది మూడు మూళ్ల వార్న ముగటి
ముందు పగ్గము బట్టి మూడు గొట్టంపై జడ్డిగంముడి గొట్టి

# శివ గోవిందా! భజ గోవిందా!

రాగి చెట్టు మీాద రాగంన పుడుతుంది.
రాజులకు రణ మిద్ద మవుతుందయా
ముదముతో నొక వార్త తెలియాలయా
జై శివగోవిందా గోవిందా.. జైభజగోవిందా గోవిందా...

ముండమోపు లంత ముత్తయిదువు లవుత
ముసలి వాండ్లకు మనుము లొస్తారయా
ముదముతో నొక వార్త వినాలయా...
జై శివగోవిందా గోవిందా... జైభజగోవిందా గోవిందా...

నైజాం రాజ్యంలో మహబూబ్ నగరంలో
పంది కడుపులో ఏనుగు పుట్టాలయా..
ముదముతో నొక వార్త తెలియాలయా
జై శివగోవిందా గోవిందా జైభజగోవిందా గోవిందా...

పడమటి దేశాన పారేటి పల్లెలో
నాలుగు కాళ్ళ కోడి పుట్టాలయా..
ఆ కోడి కూత విన్నాళ్ళంత మరణమయా..
ముదముతో ఒక వార్త వినాలయా..
జై శివగోవిందా గోవిందా... జైభజగోవిందా గోవిందా....

అత్తలకు పీటలు, కోడళ్ళకు మంచాలు
ఆలి చెప్పిన మాట అరటిపం డవుతుంది
తల్లి చెప్పిన మాట త్రాసు పామవుతుంది
ముదముతో నొక వార్త వినాలయా
జై శివగోవిందా శ్రీభజగోవిందా గోవిందా....

అరవై ఏండ్ల వానికి ఆరేళ్ళ పసిబాల
బుద్ధి చెప్పే కాల మొచ్చిందయా..
ఈ కాలం పోతుంది ఆ కాలమొస్తుంది
ముదముతో నొక వార్త వినాలయా...
జై శివగోవిందా గోవిందా జై భజగోవిందా గోవిందా...

# గురు శిష్యుల సంవాదం

గురు : పండులో కెల్ల ఏ పండు గొప్పది సిద్దయ్యా?
ఏ పండు గొప్పది సిద్దయ్యా?

శిష్య : సద్గురు బ్రహ్మం నా గురుదేవా! పండులో కెల్ల
తలపండు గొప్పది బ్రహ్మం!

గురు : దానములో కెల్ల ఏదానం గొప్పది సిద్దయ్యా ?
ఏదానం గొప్పది సిద్దయ్యా ?

శిష్య : సద్గురు బ్రహ్మం నా గురుదేవా! దానముల కెల్ల
గొప్పది నిదానము బ్రహ్మం !

గురు : తాడులో కెల్ల ఏ తాడు గొప్పది సిద్దయ్యా ?
ఏ తాడు గొప్పది సిద్దయ్యా ?

శిష్య : సద్గురు బ్రహ్మం నా గురుదేవా ! తాడులో కెల్ల
మొలత్రాడు గొప్పది బ్రహ్మం !

గురు : వానములో కెల్ల ఏ వానం గొప్పది సిద్దయ్యా ?
ఏ వానం గొప్పది సిద్దయ్యా ?

శిష్య : సద్గురు బ్రహ్మం నా గురుదేవా... వాసంలో కెల్ల కైలాసం గొప్పది బ్రహ్మం!

గురు : దూలంలో కెల్ల ఏ దూలం గొప్ప సిద్దయ్యా?
ఏ దూలం గొప్పది సిద్దయ్యా?

శిష్య : సద్గురు బ్రహ్మం నా గురుదేవా! దూలంలో కెల్ల ముక్కు దూలం గొప్పది బ్రహ్మం!

గురు : యోగంలో కెల్ల ఏ యోగం గొప్పది సిద్దయ్యా?
ఏ యోగం గొప్పది సిద్దయ్యా?

శిష్య : సద్గురు బ్రహ్మం నా గురుదేవా! యోగంలో కెల్ల రాజ యోగం గొప్పది బ్రహ్మం!

గురు : రాజ్యంలో కెల్ల ఏ రాజ్యం గొప్పది సిద్దయ్యా?
ఏ రాజ్యం గొప్పది సిద్దయ్యా?

శిష్య : సద్గురు బ్రహ్మం నాగురుదేవా! రాజ్యంలో కెల్ల స్వరాజ్యం గొప్పది బ్రహ్మం!

# ఎవరన్నా ?

అయిదు బిగంబుల జగా లోపల
అందారాని చెట్టుందన్నా
పైకి ఏడు మెట్లున్నవి కాని
ఎక్కి చూచె వారెవరన్నా
అది తొంగి చూచె వారెవరన్నా ॥ అయిదు ॥

ఆరు పంగల చెట్టన్నా
చెట్టు తొమ్మిది తొర్రల బుట్టన్నా
అరువై ఆరు కొమ్మలు పలుపలు
అల్లుకున్న వికె ఏమన్నా ॥ అయిదు ॥

కొమ్మల నడుమ తొంబది రెండు
కోతు లాడు చున్నవి రన్నా
ఇమ్ము చేసుకొని ముప్పది మూడు
మూరల పాము పండిం దన్నా ॥ అయిదు ॥

వేలు వేలుగా డెబ్బది రెండు
వేల తీగ బారిందన్నా
నలు ముఖములపై మూడు కోట్లనే
నల్లపూత పూసిందన్నా ॥ అయిదు ॥

కాయలు రెండున్నవి రన్నా
అవి మూడు తీర్ల రూపము రన్నా
కాయలు రెండు పండు ఒక్కటి
పట్టి తెచ్చె వారెవరన్నా ॥ ఒయిడు ॥

కొద్దిల దెలిసే విధ మన్నా
మన వద్దనె ఉన్నది కను మన్నా
వద్దనె ఉన్నది సదమల మంత్రము
అది సద్గురు మననున కెరుకన్నా ॥ ఒయిడు ॥

# ఏమాయే ఏమాయే ?

ఏమాయే ఏమాయే దీని కేమాయే
ఎనకటి గుణముకు సరి పాయే
॥ ఏమాయే ?

మొద్దు ముఖము దొాక యెద్దుండే
యెద్దుకు తగ దున్న పోతుండే
యెద్దు చచ్చిపోయె పోతు పారి పాయే
నాగ లిరిగి పాయె నగువ ట్లగు పాయె
॥ ఏమాయే ?

కాంత నెత్తి మీాద కడ వుండె
కడవ నిండా నీరుండే
కాలు జారి పాయె కడువ పగిలి పాయె
నీళ్ల వలికి పాయె నిదానమై పాయె
॥ ఏమాయే ?

అడ్డ గోడ మీాద ప్రమి దుండే
పణితి నిండ సము రుండె
గోడ కూలి పాయె పణితి పగిలి పాయె
సమురు ఇనికి పాయె సమానమై పాయె
॥ ఏమాయే ?

# చిల కేది రన్నా!

గూటిలో చిల కేది రన్నా నాయన్నలారా!
గూడూ చిన బోయినా దన్నా!

బండ మీద గుండు దొర్లి
గుండు రెండు విధము లాయె
గూటిలోని రామచిలుక
గురుని పాదం జేరెనన్నా
గూటిలో .... .... .... .... .... .... .... .... బోయినాదన్నా!

పని వాని వెంట బోయి
పని పాటు చెంచకుంటూ
పది అడుగులు వేసె తపుడు
ప్రాణ కాంతు డెల్లిపోయే
గూటిలో .... .... .... .... .... .... .... .... బోయినాదన్నా!

చింతమాను తొఱ్ఱ లోన
పంచ వన్నెల చిలుక లైదు
చిలుకకేమొ తెలిసె నన్నా
తెలిసి నట్లుగ లేచి పోయె
గూటిలో .... .... .... .... .... .... .... .... బోయినాదన్నా!

# మొగుడంటే ఆత్మ!

మొగడు చావడు ఏమి సేతు నా
మొగడు చచ్చితె పూలేర బోదు,

చామంతి పూలేర బోదు
బంతి పూలేర బోదు

ముండే ముత్తైదానె వుంటీ
ముండా మోపి వచ్చి పెళ్లి చేసుకున్నాడే అయ్యో! మగడు

తల్లిదండ్రి కెడబాపినాడు
అన్నతమ్ములతో కూడి మాట్లాడ నివ్వడు

వుండ చోటున వుండ నివ్వడు నన్ను
బంగ పెడతానని బయలు దేరుండు

సంగాతి తెలిసిందె మేలు సోమ
లింగయ్యతో చెప్పి బందింతు నేడు అయ్యో ! మగడు

పుట్టి నింటికి పోనివ్వడు
పుస్తె కట్టినందుకు వీడు మగడై నాడు
పుస్తె బట్టి తెంపుద మంటె తెగదేమి సేతు

నలుగుట్లో అపకీర్తి పాలు చాల
అంటాని జగడంబు సేసిందే మేలు - అయ్యో ! మగడు

పగలే నాకొంగు బట్టిండు నా
పతివ్రత ధర్మంబు చెరిపిండు వీడు - అయ్యో ! మగడు

ధాత్రిలో కుచకుండి వాసా మా
అంతమ్మ చెప్పింది మాటాఇది

ఇంట చదివిన ఒక్కటే ఇది
బైట చదివిన ఒక్కటే

తెలిసియున్న జ్ఞానులాకు
తేట తెలిపీ బట బయలూ - అయ్యో ! మగడు

## నాదేమి బ్రతుకు !

సుక్క బొడిసిందాని సూసి లేవాబోతె
సూరు తగిలీ కింద బడితి రన్నా !

నాదేమి బ్రతుకాయె రన్నా !
నాది నలుగుర్లొ నవ్వట్లు రన్నా !

పొద్దు బొడిసిందాని పొర్లి లేవాబోతె
పొయ్యి తగిలి కింద బడితి రన్నా !
నాదేమి .... నవ్వట్లు రన్నా !

ఏటి కెవసము జేసి ఎయి పుట్లు పండిస్తె
ఎన్నడొక మెతుగెరుగ రన్నా !
గంజిలోకి మెతుగెరుగ రన్నా !
నాదేమి.... నవ్వట్లు రన్నా !

కడివె డంబలి దాగి కట్టమీద పడుకొంటె
కా కొచ్చి తన్ని పాయె రన్నా !
నాదేమి.... నవ్వట్లు రన్నా !

తూర్పు దేశం బోయి తురక దాని దెస్తె
బూబై కూసూనె రన్నా ! నన్ను
బానండ్లు దోమ బెట్టి రన్నా !
నాదేమి.... నవ్వట్లు రన్నా !

కానం దేశం బొయ్యి కాపుదాన్ని దెస్తె
షోకంత పిండి బెట్టి ఆకంత రొట్టె జేసె రన్నా !
నాదేమి... నవ్వట్లు ఉన్నా !

బోడి బోడి తంగెళ్ల కెల్లి బొక్కె నెత్తుకుని రాంగ
నక్కదరము కొస్తె బొక్కబోర్లి బడితి రన్నా !

నాదేమి బ్రతుకాయె ఉన్నా !
నాది నలుగుర్లో నవ్వట్లు ఉన్నా !

# నందామయా !

నందామయా ! గురుడ నందామయా !
ఆనంద దేవికి నందామయా
ఆనందదేవికి పుట్టేనయ్యా
ఆరి పేరంతారు అన్నయ్య లంతారు ॥

మూడు కాళ్లవోరు ముంగలకే పుడతారు
ముసలోళ్ల కిబ్బంది కలిగేనయా ॥

నందాపురే బ్రహ్మం నందాపురే
అనందా దేవికి పుట్టీన బ్రహ్మం

కుక్క తోకా బట్టి గోదారి ఈదితే
కోటిపిల్లి రేవి తేలేనయా ॥

తాడిసెట్టి వేళ్ల తాబేలే వుడుతేను
నెలకి మూడొర్షాలు కురిసే నయా ॥

ముక్కులేనీ వోడు ముందలికె పుడితేని
ములంకాయిల గనులు కడతారయా ॥

అత్తలకె పెడతారు కోడళ్లు కురుసీలు
రంకు బోటికి లచ్చ తెలిసేనయా ॥

# బ్రహ్మమన్నడు !

అన్నడు బ్రహ్మ మన్నడు సిద్దయ్య వినుమని
అన్నడు బ్రహ్మ మన్నడు ॥

ఆహా ! పాలు పానము విడిచిపెట్టి
నీచ గుణముల మనసు జొచ్చి
సర్వజనులు తాగ నేర్చితె
సారకల్లు పిరమౌతా - దన్నడు -

ఆహా ! ఊరి కిద్దరు రాజు లుందురు
కీర్తిలేని ప్రధాను లౌదురు
రైతుల కష్టబెట్టి
రాజ్యములు పడగొట్టు కుంటా - రన్నడు -

కాయ వస్త్రములను గట్టి
దీక్ష నిరసుల బొట్టు బెట్టి
ఉరుకులాడే జుట్టు సాధులు
మూల కేతురు ఏక్ తార - లన్నడు -

కల్ల కాదుర తల్లితోడు
అల్ల మాప్రభు డన్న మాట
కల్ల గాకను యిట్టి చిత్రము
కలియుగ మందున జరుగబోతా - దన్నడు -

# జన్మమె మారు !

తొమ్మిది తొర్రల బానా - దీని నమ్మరాదురో జానా
దమ్మిడి సేయదు గానా - ఇది అమ్మ తోడు నికశానా ॥

నీటి బుగ్గది దేహం - దీని మాటలు జూడర అహం
పట్టియుంచు వదుర మోహం - ఇదిగట్టిగ బలుకదు సోహం ॥

ఈ రక్తమాంసపు కండా - దీని గోరియు జెడకుర రండా
కోరితె నరకము నిండా - నీకు స్థిరముగాదు ఈకొండ ॥

మటుమాయ గురుని విచారం - మనము మరిచితె ముక్తికి దూరం
కోరకు పరులది నేరం - నీవు కోరితె లేదిక సారం ॥

శుక్ల శోణితాల పెంపు - ఇది చక్కని వన్నెకె సొంపూ
నిక్కముజూచితె బహుకంపు - దీని దిక్కులేరు ఈసుంపు ॥

గొప్ప గురువుల మందు - అహ ముప్పులేదు నీకుముందూ
సెప్ప తరముగా దిందూ - నీవు ఒప్పుము నికనేమందూ ॥

బంధువు లెవ్వరు గారు - నీ బంధము దియ్యగ లేరూ
పొంది తిరుగు మెట్లారు - నీకు లేదిక జన్మమె మారు ॥

# తత్త్వ జ్ఞానము

తత్త్వ జ్ఞానము నీలో దెలియన్నా !
సాత్త్విక మిడిచి మత్తుడా వైదెరుగ బోకన్నా !
కత్తి బట్టుక కాలయముడు కండకండలు గోయు నిజము !
సిత్త మొక్కటిజేసి నిముసి శీఘ్రముగాలో గురునిజేరు !

॥ తత్త్వ ॥

నీది నీవే దెలుసు కోమన్నా !
ఈ దినమునందు వాద మేలను వదర బోకన్నా !
వాదబేధము లెంచుచుంటే, బోధపడునా బ్రహ్మజ్ఞానము ?
కాదు లేదన బోకు నీదు కర్మమెల్లను బాపుకొనరా !

॥ తత్త్వ ॥

మాట లేలను మారు బల్కకురా !
నీ బూటకములు బొటుమాటలె జెప్ప బోకన్నా !
మా పుట్ట లోపలి రెండు పాముల దిట్టముగ బట్టి నీలో !
గట్టిగానె త్రికుట స్థానము బాట నడవర భడవ నీవు !

॥ తత్త్వ ॥

ఆరు మూటిని మొదలు నరుకారా!
నీ రాజతామస గురియు బెట్టక తిరుగ బోకుమురా!
కోరి నీవు ఆరు మూటిలో జేరి చూడగ నందుగాంచి!
స్థిరము నేదో గానలేకను చీకటింటిలో నున్న మనసా!

|| తత్వ ||

ఏడు కిటికిల కోట బైటనురా!
ఆగోపి చుట్టు మూడు బురుజులై మూల లాయెనురా!
జోడు స్తంభ నట్టనడుమా గండికోట గవిని లోన అక్కడేదా
జాడ తెలియర జన్మ రయితము జేయు నీకు!

|| తత్వ ||

పంచ పలుకల భావ మెరుగారా!
పంచీకరించి యెంచి ఇరువైఐదు తెంచరా!
పంచ పంచామూలై ఎంచి పైనఉన్న తత్వ మెరుగక!
మంచి మాటలనుచు నాతో పొంచి పలుకాబోకు, ఛీ, ఛీ!

|| తత్వ ||

# మహాదేవా !

మహాదేవోం మహాదేవా - మహాదేవోం మహాదేవా
లింగా తాలిల్లే తాలిల్లేతాం - తత్తార పడ కండ తానె బ్రహ్మాం
దాక్షారం భీమన్నా - కోటిపల్లీ సోమన్నా
శ్రీశైలం మల్లన్నా - పిఠాపురం కుూటన్నా మహాదేవోం

సృష్టికి ముందూ వ్యష్టుందీ - వ్యష్టికి ముందూ సృష్టుంది
సృష్టికి వ్యష్టికి ముందున్నాదీ - శివుడు తప్పితే ఏ మున్నాదీ
మహాదేవోం మహాదేవా - మహాదేవోం మహాదేవా
లింగా తాలిల్లే తాలిల్లేతాం - తత్తార పడ కండ తానె బ్రహ్మాం

కావేటిరంగా రంగా - కస్తూరి రంగా రంగా
ఈ వింతా చెప్పవయ్యా - ఈ చిక్కూ విప్పవయ్యా
ఒక కన్నూ సూర్యుడైతే - ఒక కన్నూ సెంద్రుడైతే
ఒకమారే విప్పిచూస్తే - నికరంగా పగ లారేయా

లింగా ! తకిట తకిట తక
కావేటి రంగా ! కృష్ణార్పణం.

# చెంగాలమ్మా ! కాపాడమ్మా !

సూలూరి చెంగాలమ్మా ! నీకు ఒక్క దండామమ్మా !
నానె నానె నన్నాడియో నన్న నాడి నన్నాడియో !

సూలూరి చెంగాలమ్మా ! కొమ్ములు తిరిగిన పొట్టేలమ్మా !
దొంగి లింబన్ పోతావుండాం చైదొరకనీకండ సెయ్యావమ్మా !

టంకు రోడ్డు పిల్ కాయల్ మమ్మా !
మేం బీడీ ముక్కలకు దొంగలమమ్మా !
దొంగి లింబన్ పోతా వుండాం
చై చిక్కనీకండ సెయ్యావమ్మా !

ఉత్తరాది పిల్ కాయల్ మమ్మా !
మేం చుట్టా ముక్కలకు దొంగల మమ్మా !
దొంగి లింబన్ పోతావుండాం
చై దొరకానీకండ సెయ్యావమ్మా !

దచ్చినాది పిల్ కాయల్ మమ్మా !
మేం కూటికుండలకు దొంగల మమ్మా !
దొంగి లింబన్ పోతావుండాం -
చై దొరకనీకండ సెయ్యావమ్మా !

# హరి హరీ !

హరి హరీ లక్ష్మణ స్వామీ ! - హరి హరీ !
అన్యాయమిటు చేస్తివేమీ - ,, ,,
అడవిలో మృగము నేనైతె - ,, ,,
అడల కుందును గాని తండ్రీ - ,, ,,
ఆడ జన్మము యెత్తి నాను - ,, ,,
అడవిలో నెటు నిలువగలనూ - ,, ,,
శ్రీరాము నెడబాసి నేను - ,, ,,
జీవమెటు నిలుపుకో గలను - ,, ,,
ఏ పాప మెరుగనో తండ్రీ - ,, ,,
ఎందుకిటు చేస్తివో తండ్రీ - ,, ,,
సీతకు రాసిన రాతా - ,, ,,
శ్రీరామ యిది యెంత రోతా - ,, ,,
నిండువేకటి దాన్ని నేనూ - ,, ,,
ఎండ మొగ మెన్నడెఱుగాను - ,, ,,
కొండలెట్లా తిరుగు తాను - ,, ,,
కొండలకు పోయె నంటారు - ,, ,,
కొడుకులను కన్నదంటారు - ,, ,,
నిందపాలై పోయి నాను - ,, ,,
నేనింక జీవించలేను - ,, ,,